వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 02, జూన్ 2024 16 పేజీలు



# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి



16 పేజీలో

చిన్న పిల్లలను ఎవరైనా వెట్టి చాకిరికి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు

బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీస్

# ఇక ఓన్లీ బీఎన్ఎస్

- మూడు కొత్త న్యాయ చట్టాల అమలు
- బ్రిటీష్ వలస చట్టాలకు చెల్లుచీటి
- న్యాయ చరిత్రలో కొత్త అధ్యాయం

వివరాలు 2లో..



- కనుమరుగు కానున్న ఐపీసీ, సీఆర్‌పీసీ సెక్షన్లు
- నిబంధనల లెక్కల్లో పెనుమార్పులు
- 90రోజుల్లో దర్యాప్తు, 60 రోజుల్లో తీర్పు

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మనదేశంలో బ్రిటీష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న చట్టాలు కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాలు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. బ్రిటిష్ కాలం నాటి ఇండియన్ పినల్ కోడ్ (ఐపీసీ) ఇక మీదట భారతీయ న్యాయ సంహితగా(బీఆన్ఎస్), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సీఆర్‌పీసీ) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్)గా, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్..భారతీయ సాక్ష అధినియమ్(బీఎస్ఏ)గా మారాయి. ఈ మూడు కొత్త న్యాయ చట్టాల్లో పలు విప్లవాత్మక అంశాలను చేర్చారు. నేరాల దర్యాప్తు, శిక్షలు, కోర్టు కేసుల విచారణ, సాక్ష్యాల సేకరణ ఇలా ప్రతీ అంశంలో సంస్కరణలు స్పష్టంగా కనిపించేలా కొత్త చట్టాలు ఉన్నాయి. పోలీస్ కేసుల విచారణ విధానాల్లో ఆధునికతను వినియోగిస్తూ పారదర్శకతకు పెద్దపీట వేసేలా ఈ చట్టాలను

# పార్టీని నమ్మిన వారికి నామినేటెడ్ పోస్టులు దక్కేనా?

పదేళ్ల కష్టకాలంలో పార్టీకి అండగా

పార్టీ శ్రేణులకు బలం, బలగమైన నాయకులు

నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో అన్నీ తానైన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

పదవుల కోసం ఎదురుచూస్తున్న పలువురు నాయకులు



2 పేజీలో

ప్రభాతవార్త- వరంగల్:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల నామినెటెడ్ పదవులు ప్రకటిస్తామని చెప్పడంతో ఆశావాహుల్లో ఆనందం ఉప్పొం గుతుంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ అంతమైనట్లే అనుకున్న తరుణంలో పార్టీకి విధేయులుగా ఉంటూ కష్టాల్లో పార్టీని కాపాడుకున్న నాయకులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలనే వాదన బలంగా కాంగ్రెస్ శ్రేణుల్లో వినిపిస్తుంది. ముఖ్యంగా మండలంలో పార్టీని కాపాడుకుంటూ స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీని నిలువరించి నిలబడిన వ్యక్తులను రాష్ట్రష ప్రభుత్వం గుర్తించుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు తమ వాణిని విని పిస్తున్నారు. అధికార పార్టీ వేదింపులకు తట్టుకొని పార్టీని భుజస్కందాలపై మోసిన వ్యక్తులు ఇప్పడు నామినేటెడ్ పోస్టులు వస్తాయని నమ్మకంగా ఉన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో పార్టీని అధికార పార్టీకి ధీటుగా నిలబెట్టిన నాయకుల్లో నెక్కొండ మండల కేంద్రానికి చెందిన రంజిత్‌రెడ్డి ఒకరు.

-ఎంఎసి చైర్మన్‌గా ప్రస్థానం....

నెక్కొండ మండలానికి చెందిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి న్యాయశాస్త్రంలో పట్టాను పొంది కొంత కాలం న్యాయవాదిగా పనిచేశాడు. కాంగ్రెస్ పార్టీలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తూ న్యాయవాద వృత్తిని పక్కన పెట్టాడు. అనంతరం నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రెండేళ్లు పనిచేసి పలువురి మన్ననలను

# స్థానిక పోరుపై ఎదురు చూపులు

ప్రత్యేకాధికారుల పాలనలో జీపీలు

రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

ఆశావాహుల్లో ఉత్కంఠ

2లో..



పరకాల-ప్రభాతవార్త:

గడువు తీరిన గ్రామపంచాయతీ పాలకవర్గాల ఎన్నికలకు ఇప్పట్లో ముహూర్తం కుదిరేలా లేదు. గత ఫిబ్రవరి 1న పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆ సమయంలో

# కాంగ్రెస్‌లోకి ఇద్దరు ఎమ్మెల్సీలు..!

వరంగల్‌లో బీఆర్ఎస్‌కు బీటలు



ప్రభాతవార్త, వరంగల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, బండ ప్రకాశ్‌లు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. త్వరలో వారు కారు దిగి హస్తం పార్టీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో

9లో

# పార్టీని నమ్మిన వారికి నామినేటెడ్ పోస్టులు దక్కేనా...?


**మొదటి పేజీ తరువాత**

పొందాడు. మార్కెట్‌ను ఆధునికంగా అభివృద్ధి చేసి లాభాలబాట పట్టించాడు. అనంతరం ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినప్పటికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పెద్ద న్నగా నిలిచాడు. ప్రతి ఎన్నికల్లో నెక్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ కంచు కోటగా నిలెబెట్టారు. అనంతరం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండల కేంద్రంలో తన భార్యను సర్పంచ్ రాష్ట్రంలోనే అత్యధిక రెండో మెజార్టీ గ్రామంగా గెలి పించాడు. పార్టీకి నిత్యం తోడుగా ఉంటూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటున్న రంజిత్‌రెడ్డికి నామినేటెడ్ పోస్టు వస్తుందనే ఆశతో పార్టీ శ్రేణులు ఉన్నారు.



**-వర్ధన్నపేట నుండి నమిండ్ల శ్రీనివాస్....**

వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేసిన వ్యక్తుల్లో నమిండ్ల శ్రీనివాస్ ముందు వరుసలో ఉన్నాడు. పార్టీ టిక్కెట్ ఆశించినప్పటికి సమీకరణాలతో టిక్కెట్ రాకపోయినప్పటికి పార్టీ గెలుపు కోసం కృషి చేశాడు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పార్టీకి వెన్ను ముఖగా నిలిచాడు.



నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలను భరోసాలతం చేస్తూ వారి మధ్యలో ఉంటూ మనోధైర్యాన్ని నిలిపాడు. తన సామాజిక వర్గం లోనైనా ఈ సారి అయిన నామినెటెడ్ పదవి దక్కుతుందని ఆశిస్తున్నాడు.

**-కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వాలి....**

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంది. గ్రామ స్థాయిలో పలువురు ఇతర పార్టీలకు వెళుతున్నప్పటికి ఉన్న కొద్ది మంది కార్యకర్తలను కాపాడుకుంటూ ప్రజా వ్యతిరేక పాలనను అడ్డుకున్నాడు. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఒర్చి పార్టీని నిలబెట్టిన వ్యక్తులకు గుర్తింపు ఇవ్వాలని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. త్వరలో ప్రకటించే నామినేటెడ్ పోస్టులు వలసవాదులకు కాకుండా నిక్కార్సయిన కాంగ్రెస్ నాయకులకు ఇవ్వాలని పార్టీలో బలమైన గొంతుక వినిపిస్తుంది.

# స్థానిక పోరుపై ఎదురు చూపులు

**మొదటి పేజీ తరువాత**

పంచా యతీ ఎన్నికలకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుంది.గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడంతో ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది.

**ఐదు నెలలుగా....**

2019 ఫిబ్రవరి 2న పంచాయతీ పాలకవర్గాలు కొలువు దీరాయి.ఐదేండ్ల పాటు పాలకవర్గాలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వ హించాయి. పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన ముగిసింది.దీంతో అప్పటి నుంచి ప్రత్యేకాధికారులు పాలనా బాధ్యతలు చేపట్టారు. గ్రామపంచాయతీలకు ప్రస్తుతం ప్రత్యేకాధికారులు కొనసాగుతున్నారు.ఐదు నెలలుగా వీరి పర్యవేక్షణలోనే గ్రామాల్లో పాలన కొనసాగుతుంది.

**రిజర్వేషన్ల పీటముడితో...**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లు ప్రధాన అడ్డంకిగా మారాయి.2019లో జీపీ ఎన్నికల సందర్భంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 గ్రామ పంచాయతీ చట్టం తీసుకొచ్చింది.ఈ చట్టం ప్రకారమే నాడు ఎన్నికలు నిర్వహించారు.దీని ప్రకారం రిజర్వ్‌డ్ పంచాయతీలకు పదేండ్ల పాటు ఒక రిజర్వేషన్ ఉంచి ఎన్నికలు నిర్వహించే వెసలుబాటు కలిగింది.అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ చట్టం ప్రాతిపదికగా ఎన్నికలు నిర్వహిస్తుందా..? లేక కొత్త చట్టం తెస్తుందా..? అనేది స్పష్టత రాలేదు.కొత్త చట్టాన్ని తీసుకొస్తే పంచాయతీతో పాటు వార్డుల రిజర్వేషన్లు కూడా మారుతాయి.మరోవైపు బీసీ గణన తదితర కార్యక్రమాలతో ఎన్నికలు ఆలస్యం అవుతాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

**ఎన్నికలకు ఏర్పాట్లు చేసినా...**



గతేడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వ హిం చాలని భావించింది.ప్రధానంగా గ్రామ పంచాయతీల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగుస్తున్నందున ఎన్నికలు నిర్వహించాలని నిర్ణ యించింది. అలాగే రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు.ఎన్నికల సామాగ్రిని సిద్ధం చేశారు.బ్యాలెట్ బాక్సులు తదితర సామాగ్రిని అందుబాటులో ఉంచారు.సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వివరాలను కార్యదర్శుల ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం సేకరించింది.ఆ తర్వాత ఎలాంటి కార్యాచరణ ముందుకు సాగలేదు.

**ఆశావాహుల్లో ఉత్కంఠ...**

గ్రామస్థాయి నేతలు పంచాయతీ ఎన్నికల సమరం కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.గ నెలలోనే ఎన్నికలు ఉంటాయనే ఉద్దేశంతో పోటీకి ఆయా పార్టీల నేతలు అన్నీ సిద్ధం చేసుకున్నారు.అయితే ఎన్నికలు మరికొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉండటంతో ఎప్పుడు జరుగు తాయోనని ఆరా తీస్తున్నారు.గతంలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులుగా ఉన్న వారితో పాటు కొత్తవారు కూడా పోటీకి ఉవ్విళ్లూరుతున్నారు.దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా పంచాయతీ ఎన్నికల చర్చే సాగుతోంది.బరిలో నిలబడేందుకు రాజకీయ పార్టీల మద్దతు కోసం ఆశావాహులు తమ ప్రయత్నాల్లో మునిగారు.

# ఇక ఓన్లీ బీఎన్ఎస్

**మొదటి పేజీ తరువాత**

రూపొందించారు. అలాగే కొత్త చట్టం ప్రకారం ఏదైన నేర దర్యాప్తు 90 రోజుల్లో పూర్తి కావాలి.. ఆలోపే చార్జీషీటు దాఖలు చేయాలి.. అప్పటి వరకు పూర్తికాకపోతే అనుమతితోనే మరో 90 రోజులు దర్యాప్తు కొనసా గించవచ్చు. కోర్టులో కేసులపై వాదనలు పూర్తయిన 30 రోజుల్లోగా కోర్టులు తీర్పులను వెలువరించాలి. పరిస్థితులు బట్టి మరో 30 రోజుల వరకు సమయాన్ని పొడిగించుకునే అవకాశం ఉంటుంది. గతంలో ఏళ్ల తరబడి కొనసాగిన కోర్టు విచారణలు ఇకపై కనిష్ఠంగా ఏడు రోజుల్లోనే తీర్పు ఇచ్చేందుకు కొత్త చట్టాలు అవకాశం కల్పిస్తున్నాయి.

**కఠిన చట్టాలు..**

ఇండియన్ పినల్ కోడ్(ఐపీసీ) 163 ఏళ్ల కిందటిది దాని స్థానంలో తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లో కీలక మార్పులు తెచ్చారు. ఐపీసీలో 511 సెక్షన్లు ఉండగా, బీఎన్ఎస్‌లో 358 సెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ఇందులో కొత్తగా 20 నేరాలను చేర్చారు. భిక్షాటన, మానవ అక్రమ రవాణాను కఠిన నేరంగా పేర్కొన్నారు. అలాగే పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి శారీరకంగా కలిశాక మోసం చేస్తే పదేళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించనున్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాల జాబితాలో కిడ్నాప్, దోపిడీ, వాహనాల చోరీ, బలవంతంగా భూమి లాక్కోవడం, కాంట్రాక్ట్ హత్యలు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల సరఫరా, ఆయుధాల సరఫరా వంటివి పాల్పడితే కఠిన శిక్షించేందుకు చట్టాలు చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమాధికారం, ఆర్థిక భద్రతకు ముప్పు కలిగించే చర్యలను తీవ్రవాద చర్యగా కొత్త చట్టంలో చేర్చారు.

**ఫోరెన్సిక్ తప్పనిసరి..**

క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. కనీసం ఏడేళ్ల జైలు శిక్ష విధించే నేరాలకు ఫోరెన్సిక్ విచారణకు తప్పని సరిచేశారు. లైంగిక దాడి బాధితులను పరీక్షించే వైద్య నిపుణులు ఏడు రోజుల్లోగా తమ నివేదికలను దర్యాప్తు అధికారికి సమర్పించాలి. అలాగే అండర్ ట్రయల్ ఖైదీల కోసం ఒక ముఖ్యమైన సెక్షన్‌ను రూపొందించారు. మహిళలపై నేరాలకు శిక్షలు కఠినం చేశారు. మహిళలు, పిల్లలు, హత్యలు, ప్రభుత్వం వ్యతిరేక నేరాలకు కొత్త బిల్లులో బీఎన్ఎస్ బిల్లు సెక్షన్ 69 కింద కఠిన శిక్షలు విధించనున్నారు. పోలీసులు నేరపరిశోధన, చాలాన్ల విధింపు ప్రక్రియను తప్పనిసరిగా వీడియో తీయాలి. పరారీలో ఉన్న వారిని కూడా విచారించే అవకాశం కల్పిస్తారు. ఈ-ఎఫ్ఐఆర్‌ను ఎక్కడి నుంచైనా నమోదు చేయొచ్చు. సాక్షులు, బాధితులు, నిందితులు ఎవరైనా ఎలక్ట్రానిక్ విధానంలో కోర్టులో హాజరకావొచ్చు. ఎఫ్ఐఆర్ నుంచి కేసు డైరీ, చార్జిషీట్ నుంచి క్రాస్ ఎగ్జామినేషన్ సహా న్యాయం జరిగే వరకూ అన్ని డిజిటలైజ్ చేస్తారు. పోలీసులు న్యాయ వాదులు, న్యాయమూర్తులు జవాబుదారీతనంతో వ్యవరించేలా కొత్త బిల్లుల్లో నిబంధనలు పొందుపరిచారు.

**చట్టాలలో సవరణ అవసరం..**

కొత్త క్రిమినల్ చట్టాలకు అనుగుణంగా పలు కేంద్ర, రాష్ట్ర చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని న్యాయనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఆ దిశగా సవరణలు చేయకుంటే వివిధ కేంద్ర, రాష్ట్ర చట్టాలతో ముడిపడిన కేసులు భారీగా పెండింగ్‌లో పడిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిలోని కొని అంశాలపై అభ్యంతరాలు వ్యక్త మవుతున్నాయి. కొత్త న్యాయ చట్టాలను ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించకుండా ఏకపక్షంగా తయారు చేశారని పలు ప్రజాసంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

# వైద్యులు మానవీయ దృక్పథంతో పనిచేయాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,జూలై1,ప్రభాతవార్త*



వైద్యులు, వైద్య సిబ్బంది మానవీయ దృక్పథంతో వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. సోమవారం డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె హాజరై మాట్లాడుతూ వైద్యులు పని పట్ల అంకితభావంతో ఉండాలన్నారు. తమ వద్దకు వచ్చిన ప్రజలకు మంచి మనసుతో ఆదరించి వైద్యసేవలు చేయాలన్నారు. వైద్యవృత్తి పవిత్రమైందని ఎవరు కూడా కావాలని చెడు చేయరని తమవంతు ప్రయత్నంగా పూర్తిస్థాయిలో వైద్యం అంది స్తారన్నారు. అనంతరం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని, ప్రోగ్రాం అధికారులను, డాక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ విజయ్, డిప్యూటీ డెమో ప్రసాద్, ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఒబిలిశెట్టి రామకృష్ణ, ఆఫీస్ సూప రింటెండెంట్ రవికుమార్, డిపిహెచ్ఎన్ఓ కావేటి మంగమ్మ, డిపివో రుక్కు ద్దీన్, శ్రీనివాస్, కృష్ణార్జున, మహేందర్‌రెడ్డి, రాజు, గీత, మినిస్ట్రీయల్ సిబ్బంది, ఎన్‌హెచ్ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

*వరంగల్,ప్రభాతవార్త:*

హనుమకొండ పోలీస్ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో సీపీ ముచ్చటించారు. అనంతరం సీసీ కెమెరాల పనితీరు, సిసిటిఎన్ఎస్ రిసెప్షన్ పనితీరును అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రజలతో బాధ్యతయుతంగా వ్యవహరించాలని, విధి నిర్వహణ అలసత్వం వహించిన చర్యలు తప్పవని పోలీస్ కమీషన్ పోలీస్ అధికారులకి, సిబ్బందికి సూచించారు.

# కేయూ దూరవిద్యలో రహీంకు ఘనసన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 1 ప్రభాతవార్త :*



కేయూ దూరవిద్యాకేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యోగం చేస్తూ నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న రహీంకు కేయూ దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొ.వి.రామచంద్రం సోమవారం దూర విద్యకేంద్రంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రహీం సేవలు దూరవిద్యా కేంద్రానికి ఎంతో ఉపయోగపడ్డాయని, తాను ఉద్యోగ రీత్యా సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు ఉద్యోగులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉద్యోగుల సేవకులకు ఎంతగానో పనిచేశారని, తన సేవలు దూరవిద్యకేంద్రం మరువ లేనివన్నారు. దూరవిద్యలో పనిచేసునతన్న ఉద్యోగులు అందరూ రహీంను ఆదర్శంగా తీసుకోవాలని, విధిలో నిర్వహించాలని, ఉద్యోగులకు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే విధంగా అందరూ దూరవిద్య అభివృద్ధికి కృషిచేయాలని సంచాలకులు ప్రొ.వి.రామచంద్రం అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ నరసింహారావు, అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ సంగాని మల్లేశ్వర్, నల్లనిశ్రీనివాస్, వి.జగన్, డా.కొట్టె భాస్కర్, డిప్యూటీ డైరెక్టర్, ఉద్యోగ సంఘం నాయకులు, దూరవిద్య ఉద్యోగులు అందరు పాల్గొనిపుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

## ఆసుపత్రి, ఆశ్రమపాఠశాల సందర్శన

## కేసముద్రం మండలంలో తనిఖీలు

గూడూరు, జూలై 1, ప్రభాతవార్త

మానుకోట జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సోమవారం గూడూరు మండలంలో ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈమేరకు గూడూరు సిహెచ్‌సిని, మండలంలోని సీతానాగారం గ్రామంలో నిర్వహిస్తున్న గిరిజన ఆశ్రమోన్నతపాఠశాలను సందర్శించారు. గూడూరులోని సిహెచ్‌సిని సందర్శించిన కలెక్టర్ ఆ సమయంలో విధి నిర్వహణలో ఉన్న వైద్యాధికారితో మాట్లాడారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న అన్ని రకాల సేవల గురించి, ఆసుపత్రిలో మందుల అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో డాక్టర్ల కొరత గురించి డ్యూటీ డాక్టర్ కలెక్టర్‌కు వివరించినట్లు తెలిసింది. అంతకుముందు సీతానగారంలోని ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ తరగతి గదులు, వంట గదులు, టాయిలెట్స్ పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని హెచ్‌ఎం గాంగును ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో నెలకొని ఉన్న కొన్ని మౌలిక సమస్యల గురించి హెచ్‌ఎం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో వాటికి సంబంధించిన నివేదిక అందజేయాలని డిటిడిఓను ఆదేశించారు. కలెక్టర్ సందర్శన అనంతరం డిటిడిఓ ఆశ్రమ పాఠశాలను సందర్శించి సమస్యలకు సంబంధించిన వివరాలను సేకరించినట్లు తెలిసింది.

### కేసముద్రంలో....

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సోమవారం కేసముద్రం మండలంలో కూడా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హైస్కూల్‌ను, గిరిజన సంక్షేమశాఖ బాలికల పాఠశాల, కల్వల శివారులోని ఆదర్శపాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఆయా విద్యాసంస్థలలో తరగతి గదులను, పరిసరాలను కలెక్టర్



పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యా సంస్థల ప్రాంగణాల్లో పారిశుద్యం పాటించాలని, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.




# గూడూరు మండలంలో వనమహోత్సవం ప్రారంభం

గూడూరు, జూలై 1, ప్రభాతవార్త



మండలంలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిటిసి కత్తి స్వామి, ఎంపిడిఓ వీరస్వామిలు మొక్కలు నాటి మండలంలో వనమహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు విరివిగా నాటి చెట్లను పెంచాలని, ప్రజలందరు దీనిని ఒక ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా వారు కోరారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో సోమవారం వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ స్వేత, ఎంపిఓ చంద్రమోహన్, పంచాయతి కార్యదర్శి భీమానాయక్, హెచ్‌ఎం సుజాత, గ్రామపంచాయతి సిబ్బంది పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాల్లో విహెచ్‌ఎన్డీ కార్యక్రమాలు

గూడూరు, జూలై 1, ప్రభాతవార్త



మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రీషన్ డే కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ కేంద్రాల లబ్దిదారులను, గర్భిణీలు, బాలింతలు, మహిళలను సమావేశ పరచి సంపూర్ణ ఆరోగ్యం కొరకు పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించారు. వర్షాకాలం ప్రారంభమైనందున వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు తగు సూచనలు ఇవ్వడంతో పాటు బాలామృతం అంజేసారు. పిల్లలు వయసు తగిన బరువు ఉండేలా చూసుకోవాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో, ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు మంగమ్మ, రామక్కల ఆధ్వర్యంలో విహెచ్‌ఎన్డీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతి కార్యదర్శి భీమానాయక్, ఎఎన్‌ఎం జ్యోతి, హెచ్‌ఎం రాముడు, సూపర్‌వైజర్ కళావతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై అవగాహన ఉండాలి

గూడూరు, జూలై 1, ప్రభాతవార్త



కొత్తగా ఏర్పాటు చేసి అమలు చేస్తున్న చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గూడూరు సిఐ బాబురావు కోరారు. మండలంలోని గుండెంగ గ్రామంలో సోమవారం రాత్రి గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో నూతన చట్టాల గురించి వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుండి నూతన చట్టాలు అమలు చేయడం జరుగుతున్నదన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామగ్రామాన ప్రజలకు నూతన చట్టాలపై అవగాహన కలిగించేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్ఐ నగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

కేసముద్రం, జూలై 1, ప్రభాతవార్త



పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి అంబటి లక్ష్మి అన్నారు. అమీనాపురం గ్రామపంచాయతి పరిధిలో సోమవారం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాజు, కార్యదర్శి శిరీష, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నేతాజీ, కట్టయ్య, రవి, కరుణాకర్, సురేష్, శ్రీను, ఆశా వర్కర్లు సీనమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

# శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలి

గూడూరు, జూలై 1, ప్రభాతవార్త

గూడూరు శివారులో ఉన్న కోడి చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ చెరువు ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా ఎఫ్‌టిఎస్ నిర్ణయించి హద్దులు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కోడి చెరువు పారకం కింద గూడూరు, ఏపూరు, బ్రాహ్మణపల్లి, మచ్చర్ల గ్రామాలకు చెందిన రైతులు తమ వ్యవసాయభూములను సాగు చేసుకుంటున్నారని, చెరువు నీటిపైననే ఆధారపడి పంటలు పండించుకుంటున్నారని తెలిపారు. కాగా కొంతమంది రైతులు చెరువు మట్టిని తోడి శిఖం భూముల్లో పోసి చెరువు మునిగిపోయేలా చేస్తున్నారని, మరి కొంతమంది శిఖం భూములను ఖరీదు చేసి రియల్ వ్యాపారం చేస్తున్నారని, కొంతమంది శిఖం భూముల్లో వ్యవసాయ బావులు తీసి మట్టిని అమ్ముకుంటున్నారని వినతిపత్రంలో ఫిర్యాదు చేసినట్లు ఆయకట్టు రైతులు తెలిపారు. దీని వలన పెద్ద చెరువు కాస్తా చిన్న కుంటలా మారిపోయే ప్రమాదముందని, అందువల్ల చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ గుర్తించి హద్దులు ఏర్పాటు చేయించాలని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆయకట్టు రైతులు జున్నూరు వెంకన్న, నూకల ఉపేందర్, సమ్మెట శ్రీనివాస్, నూకల సురేందర్‌లతో పాటు పలువురు ఉన్నారు.

# కస్తూర్బా గురుకులంలో వైద్యశిబిరం

గూడూరు, జూలై 1, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకులంలో అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులంలో స్వల్ప అస్వస్థతతో ఉన్న 41 మంది బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యాధికారి, సిబ్బంది గురుకులం ప్రాంగణాన్ని పరిశీలించారు. తరగతి గదులు, వంట గదులు, డైనింగ్‌హాల్స్ పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారిణి యమున, సిహెచ్‌ఓ సీతమ్మ, ఎస్ఓ సునిత, సూపర్‌వైజర్ గణేష్, హెచ్‌ఎ సర్దార్‌బాబు, ఎఎన్‌ఎం రజిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణపల్లిలోని అంగన్వాడీ కేంద్రాన్ని తమ సిబ్బందితో కలిసి సందర్శించిన వైద్యాధికారిణి యమున అక్కడ నిర్వహిస్తున్న న్యూట్రీషనల్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

కేసముద్రం, జూలై 1, ప్రభాతవార్త



ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్దంగా శ్రీ చైతన్య పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్న ఎస్వీవి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ తెలిపారు. ఆయన ఈ సందర్భంగా కేసముద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇంతకు ముందు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఎస్వీవిలో కొనసాగుతున్న వ్యవహారాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని శ్రావణ్ డిమాండ్ చేసారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**-ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కు తప్పనిసరి**

**-ప్రతీ స్కూల్ బస్ కలిగి ఉండాలి**

**-ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని**

*గణపురం, జూలై 1, ప్రభాతవార్త*



రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని అన్నారు. సోమవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించే అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి సందాని మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు నడిపితే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా టాటా మ్యాజిక్ లో ఆటోలల్లో విద్యార్థుల తరలింపుకై ప్రోత్సహించొద్దని పేర్కొన్నారు. కనీసం 5 ఏళ్ల అనుభవం ఉండి హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లనే విధుల్లో చేర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్, స్కూల్ బస్సు నిబంధనలు అతిక్రమిస్తేత ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. స్కూల్ బస్సులకు ఏలాంటి ప్రమాదాలు జరిగినా డ్రైవర్, సంబంధిత యాజమాన్యంపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కును కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాల యాజమానులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## నేడు పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

*కాటారం, జూలై 1, ప్రభాతవార్త*

నేడు ఉదయం 11:00 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి (కె) ఆధ్వర్యంలో చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన రైతు బంధు గురించి ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరుగుతుందని సీఈవో ఎర్ల సతీష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని, అదేవిధంగా అందరూ సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## పిహెచ్‌సిలో జన ఆరోగ్య సమితి సమావేశం

*కాటారం, జూలై 1, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య అధ్యక్షతన సోమవారం జన ఆరోగ్య సమితి సమావేశం సోమవారం జరిగింది. సమావేశంలో ఆసుపత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు తీపించుటకు, మొక్కలు పెంచుటకు, ల్యాబ్ లో రియేజెన్ట్స్ కొనుగోలుకు, బయోమెడికల్ పిట్స్ నిర్మాణానికి, రోగులు కూర్చోడానికి కుర్చీలు కొనుగోలుకు మరియు స్టేషనరీ ఐటమ్స్ కొనుగోలుకి తీర్మానించారు. అదేవిధంగా జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంతెన మౌనికను ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీడీవో అడ్డూరి బాబూ, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఫర్జానా బేగం మరియు సిబ్బంది సన్మానం చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంతేన మౌనిక, ఎంపిడివో అడ్డూరి బాబు, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ వీణా మరియు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఫర్జానా భేగం, సిహెచ్ఓ నిర్మల, స్టాఫ్ నర్స్ కృపా, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రుణ పరిమితిని పెంచి రైతులకు కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలి

*మహాముత్తారం, జూలై 1, ప్రభాతవార్త*

తెలంగాణ రైతు సంఘం(ఏఐకెఎస్) ఆధ్వర్యంలో మహాముత్తారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి మూడ్ శోభన్ మాట్లాడుతూ..వానాకాలం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితిని పెంచి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని ప్రతి రైతులకు వర్తించే విధంగా వెంటనే మాఫీ చేయాలని కోరారు. రుణమాఫీ అవుతుందని రైతులు బాకీలను చెల్లించకపోవడంతో బ్యాంకులు కొత్త పంట రుణాలను ఈ పంట కాలానికి ఇవ్వడం లేదని అన్నారు. మిగిలిన వారికి గత 70 సంవత్సరాలుగా రుణాలు ఇవ్వడం లేదన్నారు. రెండు లక్షల బాకీ ఉన్న రైతుల బాకీలను పక్కనపెట్టి పంట రుణాలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సంవత్సరం బ్యాంకు రుణాలు రాకపోవడంతో రైతులు ప్రైవేట్ రుణాలపై ఆధారపడుతున్నారని అన్నారు. కొత్త రుణాలు ఇవ్వని కారణంగ రైతులు ప్రైవేటు ఫైనాన్స్ వ్యక్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకొని ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని వెంటనే అమలు చేస్తూ, వెంటనే కొత్త రుణాలు అందరికి ఇవ్వాలని శోభన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వంకుడోత్ గోపి, మండల అధ్యక్ష కార్యదర్శులు గుండు గున్నక్క మానేటి కృష్ణస్వామి, రైతులు మానేటి శ్రీను, అజ్మీర బలరాం, రాజ్లి తదితరులు పాల్గొన్నారు.

## కేటికే 18 ఇంక్లైన్ నూతన ఎస్డిఎల్ యంత్రాలకు పూజలు

*గణపురం, జూలై 1, ప్రభాతవార్త*



మండలంలోని బస్వరాజుపల్లిలోని సింగరేణి 18 ఇంక్లైన్ నూతన ఎస్డిఎల్ యంత్రాలకు గని మేనేజర్ భాను ప్రసాద్, రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి గని లోపలికి దింపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ....నూతనంగా వచ్చిన ఎస్డిఎల్ యంత్రాలతో ఉత్పత్తిని పెంచేందుకు మరింత ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్డిఎల్ సాయంతో గని పనులు వేగంగా, సమర్థవంతంగా జరుగుతాయని, ఈ ఆధునిక పరికరాలు ఉపయోగించడం ద్వారా ఖనిజ ప్రొడక్షన్‌లో గణనీయమైన పెరుగుదల సాధ్యం అవుతుందని తెలిపారు. పీట్ సెక్రటరి శంకర్, రాజేష్, ఎస్డిఎల్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం పూజలు

*గణపురం, జూలై 1, ప్రభాతవార్త*



మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయంలోని దేవతా మూర్తులకు పంచామృతాలు, సుగంధద్రవ్యాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో లోక కళ్యాణార్థం సర్వదేవతావాహానం, ఆలయ శిఖర కలశ స్థాపన, స్వామి వారి అనుగ్రహం కోసం రుద్ర హోమం, సర్వదేవతాహోమం నిర్వహించ నున్నట్లు ఆలయ అర్చకులు రాజ్ కుమార్ తెలిపారు. ఆలయంలో కీర్తి ధ్వజ స్థాపనకు, ప్రధాన ఆలయ శిఖర కలశ స్థాపనకు, ఆలయ శిఖరం కట్టించడానికి దాతలు ముందుకు రావాలని వారు కోరారు.

## ప్రజావాణిలో 16 ధరఖాస్తుల స్వీకరణ

*చిట్యాల, జూలై 1, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ఎం.డి ఖాజా మొహియుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబందించిన 16 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. వారం రోజుల్లో దరఖాస్తుల వివరాలను తెలియజేసి పరిష్కారం చేయనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

## మహదేవపూర్‌లో గంగాదేవి బోనాలు

**-దర్శించుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు**

*మహాదేవపూర్ (కాటారం), జూలై 1, ప్రభాతవార్త*



మహాదేవపూర్ లో గంగాదేవి బోనాల సందర్భంగా గంగా మాతను దర్శించుకొని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కోరుకున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా గంగపుత్ర సోదర సోదరి మణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, ఎంపీటీసీ సుధాకర్ మరియు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్‌లో నేడు ప్రత్యేక సర్వసభ్య సమావేశం

*మహాముత్తారం, జూలై 1, ప్రభాతవార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాముత్తారం నందు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకార అధికారి ఆదేశాల ప్రకారం రైతు బంధు స్కీం పైన సలహాలు సూచనలు గురించి ప్రత్యేక సర్వసభ్య సమావేశం నేడు మధ్యాహ్నం 2:30 గంటలకు నిర్వహించుటకు చైర్మన్ సోమ శాంతకుమార్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సిఈఓ మార్క శ్రీధర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంఘం యొక్క కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు మరియు రైతులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## ప్రజావాణికి విశేష స్పందన

**-భూసంబంధిత సమస్యలపై 51వినతులు**

*కాళేశ్వరం (మహాదేవపూర్), జూలై 1, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలనుసారం సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి 51 వినతులు వచ్చినట్లు తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తెలిపారు. వినతులు స్వీకరించిన తహసిల్దార్‌మాట్లాడుతూ..ప్రజావాణికి వచ్చినటువంటి మొత్తం వినతులు కూడా భూ సమస్యలకు సంబంధించినవని తెలిపారు. సమస్యలు పరిష్కారం చేసే దిశగా ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా

-వరంగల్ జిల్లా కలెక్టర్‌లో వినతుల స్వీకరణ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై కలెక్టర్ సవయంగా ప్రజల నుండి వినతులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాద్ ముఖ్యమంత్రి ప్రజావాణి నుండి స్వీకరించిన జిల్లాకు చెందిన అర్జీలు సంబంధిత శాఖల అధికారులు వేగవంతంగా పరిష్కరించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో 132 దరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యదేవి, జడ్పీసీఈవో రామిరెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిరోధకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్

ప్రభాతవార్త- బాలసముద్రం:



ముఖ్యమంత్రి పర్యటనను ఏ మాత్రం ఓర్చుకోలేక అసహనాన్ని చేతకాని తనాన్ని వ్యక్తపరుస్తున్న బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి నిరోధకులు అని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రతిపక్ష విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సమీక్షలు హైదరాబాద్ పరిమితం చేసేవారు లేకుంటే తన ఫాం హౌస్‌కే పరిమితం చేసే వారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రజల వద్దకే పోవాలే, అక్కడి సమస్యలు అక్కడ ఉండి తెలుసుకోవాలనే ఉద్దేశంతో అధికారులతో హన్మకొండకు రావడం జరిగిందని రానున్న రోజుల్లో అభివృద్ధి ఏవిధంగా చేయాలనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అది తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులు తమ స్వయంత ప్రయోజనాల కోసం నేతల మొప్పు పొందడం కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడిన దాంట్లో వారు ఆత్మ విమర్శ చేసుకోవాలి. వారి నాయకుడు వచ్చి 25 కోట్లు మొనన్న వచ్చి 100 కోట్లు నిన్న వచ్చి 250 కోట్లు మంజూరు చేసారని చెబుతున్నారన్నారు. మరి మంజూరు చేస్తే కిందటి సంవత్సరం కురిసిన వర్షాలకు నగరం ఎందుకు ముంపునకు గురైందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఎనుగుల మనసారామ్ రపసాద్, దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, మాజీ కార్పొరేటర్లు అబూబాకర్, తాడిశెట్టి విద్యాసాగర్, నసీం జహాన్, వీరగంటి రవీందర్, ఏ.నాగరాజు, స్వామి, చరణ్, నాయకులు బిన్నీ లక్ష్మణ్, మహమ్మద్ నసీర్, ఎస్.కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యానికేతన్ స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

ప్రభాతవార్త- బాలసముద్రం:

నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీవిద్యానికేతన్ స్కూల్ పర్మిషన్‌ను రద్దు చేసి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డీఎస్) ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో శ్రీవిద్యానికేతన్ స్కూల్ పేరు మీద పర్మిషన్ ఉన్నప్పటికి శ్రీఆదర్శ వాణి పేరు మీద నడిపిస్తున్నారని అదేవిధంగా ప్రభుత్వానికి నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాల రేట్లు పెంచి అమ్ముతున్నారని అన్నారు. ఐఐటి, మెడికల్ పర్మిషన్ లేకుండా పాఠశాలల్లో ఫీజుల దోపిడి చేస్తున్నారన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి మండలంలో నడుస్తున్న శ్రీవిద్యానికేతన్ స్కూల్‌ను విచారణ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, గ్రేటర్ వరంగల్ నాయకులు పోలబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి, మేయర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



వరంగల్ పర్యటనతో జిల్లా ప్రజలకు గొప్ప భరోసాను కల్పించినందుకు గాను అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి సోమవారం రాష్ట్ర సచివలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత వేగంగా పురోగమిస్తున్న వరంగల్ నగర ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, నగర పురోగతికి, కట్టుదిట్టమైన కార్యచరణ ప్రణాళికను అమలు చేయాలని సీఎంను కోరారు. వరంగల్ మహానగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అభివృద్ధి పనులను సమీక్షించేందుకు గాను తాను మరోసారి వరంగల్ పర్యటనకు వస్తానని సీఎం తెలిపారు. వరంగల్ పురోగతికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు.

## ఆర్టీసీ డీలాక్స్ మహిళా ప్రయాణికుల లక్కీడ్రా ఎంపిక

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి డీలాక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీడ్రా ద్వారా బహుమతులను అందజేయడానికి సోమవారం హన్మకొండ బస్టాండ్‌లో డ్రా తీయడం జరిగింది. హన్మకొండ, ఉప్పల్, హైదరాబాద్ రూట్‌లో తిరిగే డీలాక్స్ బస్సులకు సంబంధించి ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటి రీజినల్ మేనేజర్ మాధవరావు పాల్గొని డ్రా తీసి విజేతలను ఎంపిక చేసి ప్రకటించారు. ఇందులో బి రాణి(ప్రథమ), బికేవీ నారాయణమ్మ(ద్వితీయ), కే.శ్వేత(తృతీయ)లు ఉన్నారు. లక్కీడ్రాలో బహుమతి గెలుపొందిన మహిళా ప్రయాణికులు హనుమకొండ డిపోలో సంప్రదించి తమ బహుమతులను తీసుకెళ్లవచ్చునని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ డ్రా తీస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ డిపో ట్రాఫిక్ సూపర్వైజర్లు నజియా, సుల్తానా, మెకానిక్ సూపర్వైజర్ వి.చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే.ఎస్‌రావు, కాసం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ బహుమతులను కాసం పుల్లయ్య, క్లాత్ స్టోర్స్ వారి సౌజన్యంతో అందజేస్తున్నట్లు డిఎం తెలిపారు.






## ఆయిల్ ఫామ్ తోటల క్షేత్ర స్థాయి సందర్శన

పర్వతగిరి, జులై 1, ప్రభాతవార్త



ఆయిల్ ఫామ్ తోటలను సోమవారం వర్ధన్నపేట సుస్మిత ఉద్యావన అధికారి క్షేత్ర స్థాయిలో సందర్శించడం జరిగింది.రామ్చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నెక్కొండ మండలాలకు చెందిన రైతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట అశ్వారావుపేటలలో గల ఆయిల్ ఫామ్ తోటలలో సందర్శనకు తీసుకెళ్లడం జరిగింది.ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు మరియు ప్రోసెసింగ్ గురించి కూడా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యావన అధికారి ఆర్.శ్రీనివాస్ రావు, రామ్చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ కంపెనీ జిఎం సతీష్, డివిజన్ ఉద్యాన అధికారి సుస్మిత, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్లు దేవరాజు, రిషి, ప్రణయ్, అఖిల్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లా అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను పరిశీలించిన కలెక్టర్ ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి 165 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, వెంకట్‌రెడ్డి, పరకాల హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కే.నారాయణ, వెంకటేష్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌బాదిత బాలుడికి సీఎం భరోసా

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



వరంగల్‌లో తనను కలవ లేకపోయిన క్యాన్సర్ బాధిత బాలుడు మహమ్మద్ అదిల్‌అహ్మద్ ఉదాంతం పై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత రెడ్డి స్పందించారు. తక్షణమే వైద్య సహాయం అందించాలని సీఎంఒ అధికారులను ఆయన ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనలతో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ బాలుడి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు. నెల రోజుల క్రితం ఆదిల్ అహ్మద్ చికిత్స కోసం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి లక్ష రూపాయల ఎల్‌వోసి మంజూరు చేసింది. ప్రస్తుతం అదిల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితిపై వేముల శ్రీనివాస్ ఆరా తీశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా కావాల్సిన మరింత సాయం అందిస్తామని ఆయన అదిల్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ పనులా,ప్రజల నిధులు కోల్లగోట్టే ప్రణాళిక

**...పేరుకె అమ్మ ఆదర్శ కమిటిలు,నిర్మాణం గుత్తేదారులే**

**...నాణ్యతలోపంతో పాఠశాలల మౌళిక నిర్మాణ పనులు**

**...పనులు పూర్తిఅయినట్టు నిర్ధారించాలని ఉపాధ్యాయులపై ఒత్తడి**

**.. కొద్ది పనులకు మొత్తం నిధులవిడుదల ప్రయత్నంలో గుత్తేదారులు**

ప్రభాతవార్త కన్నాయిగూడెం జూలై1

ప్రభుత్వం అమ్మఅదర్శ కమిటిల ద్వార పాఠశాలల్లో నిర్మాణ పనులను నాణ్యతతో ఎలాంటి అవినితి జరగకుండా,పారదర్శకతో నిర్మాణం చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతుల నిర్మాణలు ప్రతిష్టాత్మకంగా చేపట్టినారు.కానిప్రభుత్వం మార్గదర్శకాలను ఆశయాలను తుంగలోతోక్కి సంబధిత పంచాయితిరాజ్ అధికారుల సహకరంతోస్థానిక రాజకియనాయకులు అమ్మఅదర్శ కమిటిల తెరవెనుక గుత్తెదారులుగా వ్యవహరిస్తు ప్రభుత్వపాఠశాలల నిధులను కొల్లకొట్టె ప్రయత్నం చేస్తున్నారని మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లాఅదనపు కలెక్టర్స్థానికసంస్థల,మండలంలో ఇరుమార్లు పర్యటించి పాఠశాలల్లో నిర్మాణపనులను నాణ్యతతో త్వరగా పూర్తి చెయ్యాలని హెచ్చరించినప్పటికి మండలంలో పాఠశాల్లో మౌళికవసతుల నిర్మాణపనులు నత్తనడకన సాగుతున్నాయి.పాఠశాలలో నిర్మాణపనులను రాజకియ అండదండలతో కొన్నిపాఠశాలల్లో మరుగుదొడ్లను ఎలాంటి పనులు చేపట్టకుండనే రంగులువేసారు,మరికొన్ని పాఠశాల్లో నిబంధంనలకు విరుద్దంగా గుత్తేదారులు వారికి తోసినట్టుగా నిర్మాణలు చేపట్టడంతో జిల్లా అదనపు కలెక్టర్,స్వయంగా నిర్మాణపనులను పరిశీలించి పనులతీరులోనాణ్యత,వేగంపెంచాలని మార్గదర్శకాలు చేసినప్పటికి గుత్తెదారులు,అమ్మఅదర్శ కమిటిలు,నిర్మాణ పనులు నిర్ధిష్ట సమయంలో పూర్తి చెయ్యకుండ,నాణ్యతలోపంతో తూతూ మంత్రంగ నిర్మాణ పనులు చేస్తూ కేటాయించిన నిధుల విడుదల కోరకు కాలయాపన చేస్తున్నా తీరే నిర్లాక్ష్యనికి,అవినితికి నిదర్శనం,పంచాయితిరాజ్ ఇంజనిరింగ్శాఖ అధికారులు పనుల పర్యవేక్షణవేగంపెంచడంలగుత్తేదారులతోమిలాఖత్అయ్యి నిర్లాక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది బహిరంగ రహస్యమే,అలాగే ఓ గ్రామ పంచాయిలో ఓ ప్రముఖ ప్రజాప్రతినిధి పాఠశాల ప్రధానో పాధ్యాయురాలును పాఠశాల పనులు పూర్తి అయినట్టు ధృవికరించాలని ఆపార్టి అధిస్టానం పేరుతో రాజకియ ఒత్తడి చేసినట్టు అ గ్రామప్రజలు చర్చించు కుంటున్నారు.అదేవిధంగా మరో గ్రామపంచాయతికి చెందిన అమ్మఅదర్శ కమిటి లీడర్ చెక్‌బుక్ పై సంతకంపెట్టాలని అక్కడ పనిచేస్తున్న టిచర్‌పై గొడవకు దిగడమేకాకుండా సంబందిత మండల అధికారితో చరవాణిలో ఒత్తడి చేసినట్టు సమాచరం,ఇదే పరిస్థితి అన్నిపాఠశాలల్లో తాండవిస్తుందని మండలవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చించుకుంటున్నారు.

**===నిర్మాణం చేసిన పనులకే బిల్లులా ఇస్తారా,కేటాయించినా నిధులన్నింటిని విడుదల చేస్తారా.**

పాఠశాలల్లో మౌళిక నిర్మాణ పనులు నత్తనడకన తూతు మంత్రంగా,నాణ్యతలోపంతో నెలల తరబడి జాప్యం జరుగుతుంటే సంభందిత అధికారులు పనులను పర్యవేక్షించకుండా,కేటాయించిన నిధులన్ని గుత్తేదారులకు విడుదల చేసే ప్రయత్నం చేస్తున్నట్టు సమాచరం,ఇదే జరుగుతే ప్రజా ధనాన్నిలక్షల్లో కొల్లాగోట్టాడమే కాకుండ ప్రభుత్వ ఆశయాలకు,పేద విద్యార్థులు భవిష్యత్తుకు మంగళం పడినట్లే ,ప్రభుత్వ పాఠశాలలనిర్విర్యానికి పునాదివేసినట్టే,మరి జిల్లాకలెక్టర్ ,పంచాయితిరాజ్ ఇంజనిరింగ్శాఖ అధికారులు,నిర్మాణపనులను పరిశిలించి నిర్మాణం చేసినా పనులమేరకే బిల్లులు చెల్లించాలని మండలప్రజలుడిమాండ్ చేస్తున్నారు. మరి ప్రభుత్వ అధికారులు నిర్మాణం చేసినపనుల వరకే బిల్లులు చెల్లిస్తారా లేదా ప్రభుత్వం కేటాయించినా నిధులన్ని గుత్తేదారులకు విడుదల చేస్తారా మండల ప్రజలు వేసిచూడలి. ఈ విషయం పై సంబంధిత పంచాయతిరాజ్ ఉపకార్యనిర్వహక ఇంజనిరింగ్ అధికారులను చరవాణిలో సంప్రదించేందు ప్రయత్నం చేయగా అధికారులేవరు అందుభాటులోకి రాలేదు..

# ములుగు ఎంపీపీకి ఘన సన్మానం

**శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ఎంపీటీసీలు**

**ఎంపీటీసీ లను సత్కరించిన ఎంపీపీ, ఎంపీడీఓ**

**సజావుగా సాగిన చివరి సర్వసభ్య సమావేశం**

**సభ్యులు, మండల ప్రజల రుణం తీర్చుకోలేనిది**

**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

**ములుగు, జూలై 1, ప్రభాతవార్త :**

ములుగు మండల చివరి సర్వసభ్య సమావేశం ఎంపీటీసీలు, స్పెషలాఫీసర్లు, అధికారుల నడుమ సోమవారం సజావుగా సాగింది. ఈ మండల సర్వసభ్య సమావేశానికి ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అధ్యక్షత వహించగా ఎంపీడీఓ ఆర్. రామక్రిష్ణ సభను నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖలకు చెందిన నివేదికలు సభ్యుల ముందుంచారు. గత ఐదు సంవత్సరాలుగా మండల సర్వసభ్య సమావేశం సభ్యులను ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ తమ కుటుంబ సభ్యులుగా గౌరవించారు. ఎంపీటీసీలు ఎంపీపీ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను శక్తివంచన లేకుండా పరిష్కార దిశగా కృషి చేశారు. ఐదేళ్ల తమ పదవీ కాలంలో ఇదే చివరి సమావేశం కావడంతో ఎంపీటీసీలు, సభ్యులు ఒకవైపు చెమ్మగిల్లిన కళ్లతో కనిపించడమే గాక, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ఐదేళ్ల పదవీ కాలంలో మండల సర్వసభ్యులు ఎంపీటీసీలు, సర్పంచులు, స్పెషలాఫీసర్లు, అధికారులు, మండల ప్రజలకు తమకు ఎంతగానో సహకరించారని తెలిపారు. తాము ప్రజలకు చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. ఇంకా చేయకుండా మిగిలిపోయిన పనులను సైతం తమ శక్తి వంచన లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. మండల సర్వసభ్యులకు, మండలానికి చెందిన ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారికి సేవలందిస్తానని, ఎవరికి ఏ పని ఉన్నా తమను సంప్రదించవచ్చునని ఎంపీపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎంపీపీ శ్రీదేవి ఎంపీటీసీలను శాలువాలు కప్పి, బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే ఎంపీటీసీలు, అధికారులు ఎంపీపీ శ్రీదేవికి శాలువా కప్పి, మెమొంటో అందజేసి సత్కరించారు. కాగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఊర విజయలక్ష్మి విష్ణువర్ధన్, ఎంఈఓ సామల శ్రీనివాస్, ఎస్సీ కార్పోరేషన్ సూపరిండెంట్ శ్రీనివాస్, ఏపిఎం రాజు, స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# క్రిమినల్ చట్టాలను ఉపసంహరించాలి

**ఎంసీపీఐయు పార్టీ జిల్లా**

**కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య**

**ములుగు, జూలై 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం జూలై 1 వ తేదీ నుంచి అమలు చేసే క్రిమినల్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంసీపీఐయు పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరండం ఇవ్వనైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 వ లోక్ సభకు తీసుకువచ్చిన చట్టాలను ప్రజా పోరాటాలకు భారత ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు భంగం కలిగించే నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘని రాజన్న, మామిడిశెట్టి చిన్న మల్లయ్య, ముక్కాల మల్లయ్య, వేముల శ్రీనాథ్, సత్తు రామ్మూర్తి, పెంట ఐలయ్య, మాదాసాదిరెడ్డి, కోట సాంబయ్య, కామ రవి, ఆకుల శ్రీను, చెవుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.






# డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో డాక్టర్స్ డే ఉత్సవాలు

**ఉత్తమ డాక్టర్లను సన్మానించిన ములుగు**

**డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య**

**భగవంతుని తర్వాత స్థానం వైద్యుల దే**

**వైద్య వృత్తి పవిత్రమైనది, ఉన్నతమైనది**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అప్పయ్య**

*ములుగు, జూలై 1, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ డాక్టర్స్ డే ను డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. డిఎంఅడ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బంది ఒకరికొకరు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కార్యాలయం సమావేశ మందిరంలో ములుగు జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన మెడికల్ ఆఫీసర్స్ మరియు మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ వైద్యాధికారులు, ఆబిఎస్‌కే వైద్యాధికారులచే సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. అప్పయ్య మాట్లాడుతూ ఈ భూ ప్రపంచంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఉన్నతమైనదని అన్నారు. అందుకే వైద్యులకు దేవుడి తర్వాత స్థానం దక్కిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు డా. అప్పయ్య చేతుల మీదుగా సన్మానం చేస్తూ శాలువాలు, షీల్డ్‌లతో బహుమతి ప్రధానం చేసి సత్కరించారు. ఇందులో ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్, డా. గౌతమ్, డా. రంజిత్, ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారి డా. విజయ్, ఎంసిహెచ్ వైద్యాధికారి డా. గిరి, పీడిఎంఓ డా. నవీన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం నేషనల్ డాక్టర్స్ డే యొక్క థీమ్ వైద్యం చేతిలో సంరక్షణ హృదయాలు అని తెలిపారు. ఒక వైద్యుడు కావాలంటే ఎంతో కష్టపడి చదువుకొని, ఎన్నో కష్టాలకు ఓర్చుకొని తను సంపాధించిన జ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండవలసిందిగా కోరారు. ములుగు జిల్లా గిరిజన జిల్లా అని ఇలాంటి వారి పట్ల వైద్యులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సూపరిండెంట్ విజయ భాస్కర్, గణేష్, సిహెచ్‌ఓ దుర్గారావు, సంపత్ రావు, డిపిఎమో సాంబయ్య, సంపత్, భాస్కర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక గుట్టల రాశులపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలి

**-ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్స నరసింహమూర్తి**

*ములుగుక్రెం, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని మంగపేట మండలం కత్తిగూడెం, రాజుపేట రెవెన్యూ గ్రామాల్లో ఇసుక క్వారీలు పెసా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని నర్సింహామూర్తి ఆరోపించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కత్తిగూడెం, రాజుపేట ఇసుక క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై ఆధారాలతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆధాలతో స్పందించి తక్షణమే టీజీఎండీసీ పీవోను సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించకపోతే వారిని సస్పెండ్ చేస్తూ ఆయా క్వారీల్లో జరుగుతున్న అక్రమాలపై, ఆ ఇసుక రాశుల గుట్టలపై విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ చేయాలని హెచ్చరించారు. ఆయా క్వారీల్లో జరుగుతన్న అక్రమాలపై ఆ ఇసుక రాశుల గుట్టలపై విజిలెన్స్ అధికారలతో సమగ్ర విచారణ చేపట్టి నిబంధనల విరుద్ధంగా తవ్వకాలు జరిపితే క్వారీలను నిలుపుదల చేయాలని కలెక్టర్ టీజీఎండీసీ పీవో హెచ్చరించినట్లు తెలియజేశారు.

## అజ్ఞాత మావోయిస్టు వాల్ పోస్టులను విడుదల చేసిన సీఐ, ఎస్ఐలు

**ఏటూర్‌నాగారం, జూలై 1, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో అజ్ఞాత మావోయస్టుల వాల్ పోస్టర్లను సీఐ అనుముల శ్రీనివాస్, ఎ స్ఐ తాజుద్దీన్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్‌పోస్టర్‌లో ఉన్న అజ్ఞాత మావోయిస్టుల సమాచారం ఎవరికైనా తె లిస్తే సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి అందిస్తామని తె లిపారు. సమాచారం తెలిసిన వారు నేరుగా పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని బరోసా ఇచ్చారు. ఏజెన్సీ గ్రామీణ అటవీప్రాంతాల్లో ప్రజలు ఎవరూ కూడా అజ్ఞాత మావోయిస్టులకు సహకరించవద్దని ఈస ందర్భంగా వారు సూచించారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు పోరాటం చేయాల్సిందిి అడవిలో కాదని, జన స్రవంతిలో కలిసి ప్రజా సమస్యలపై చట్ట బద్దంగా పోరాడాలని సూచించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మరియు ప్రధాన కూడళ్లలో అ జ్ఞాత మావోయిస్టుల వాల్ పోస్టర్లను అంటించి కరపత్రాలను విడుదల చేశారు.

అజ్ఞాత మావోయిస్టుల సమాచారం తెలిస్తే ములుగు ఎస్పీ శబరీష్ సెల్: 8712670100, ఏటూర్‌నాగారం ఏ ఎస్పీ మహేస్ బాబా గితే సెల్ : 8712670104, సీఐ అనుమలు శ్రీనివాస్ సెల్: 8712670113, ఎస్ఐ తాజుద్దీన్ సెల్ : 8712670090 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీఆర్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.




# ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం ఎందుకో ..?

**-గ్రామాలలో ఎక్కడ చెత్తా అక్కడే .. అధ్వానంగా రోడ్లు**
**-దోమల బెడదతో విలవిలలాడుతున్న ప్రజలు**
**-ఏ మండల సభ సక్రమంగా నిర్వహించిన దాఖలాలు లేవనే ఆరోపణలు**
**-పొంచి ఉన్న మలేరియా, డెంగ్యూ వ్యాధులు**
**-నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహణ**

**మేడారం, ప్రభాతవార్త :**

గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకోనని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షాలు కురుస్తున్నాయి. దోమల బెడద బాగా పెరిగింది. దోమకాటుతో కాళ్ళు, ముఖం, చేతులు అనే తేడా లేకుండా దద్దులు వస్తున్నాయి. మలేరియా అధికారులు ఏ మాత్రం జాడ లేరని అంటున్నారు. ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం పట్టింపులేని తనం బాగా ఉందని విమర్శలు వస్తున్నాయి. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్‌లు, మలేరియా అధికారులను పట్టుకెళ్ళి జిల్లా కేంద్రంలో డిప్యూటేషన్ వేస్తున్నారు. దీంతో ఇక్కడి ఆరోగ్య కేంద్రాలలో ఒకరే వైద్యాధికారి ఉంటున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవంటున్నారు. ఆరోగ్య శాఖ అధికారులు తీరు ఈ విధంగా ఉండగా ...





పంచాయతీరాజ్ శాఖ ఆర్ అండ్ బీ శాఖల అధికారులు గ్రామాలను సందర్శించడం లేదు. మిషన్ భగీరథ, త్రాగునీరు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏ మాత్రం గ్రామాలను సందర్శించకుండా హన్మకొండలో తిష్ట వేసి చక్రం తిప్పుతున్నారని ప్రజలు అంటున్నారు. దోమల బెడద బాగా పెరగడంతో శరీరంపై దద్దులు వాటిల్లి అనారోగ్యానికి గురవుతున్నారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయి. గంగారం, దామెరవాయి, బందాల, లింగాల, నర్సాపురం, బయ్యక్కపేట, ఊరట్టం గ్రామాల సమస్యలపై కార్యదర్శులు పరిష్కరించిన దాఖలాలు లేవంటున్నారు. దామెరవాయి, నర్సాపురం గ్రామాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా ఉన్నాయి. గ్రామస్తులు, పెద్ద మనుషులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో సైతం పట్టించుకోవడం లేదు. ఇదిలా ఉండగా ... ఏనాడూ మండల సభను సక్రమంగా నిర్వహించిన దాఖలాలు లేవంటున్నారు. సభకు వచ్చిన అధికారులు ఎవరైనా ఉంటే ఏదో ఒకటి నాలుగు లైన్‌లు చెప్పి వెళ్తే తల ఊపడమే తప్ప ఎంపీడీవో, ఎంపీపీ, పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. అధికారులను సమస్యలపై ఎందుకు ప్రశ్నించడం లేదని అంటున్నారు. ఇదే అలుసుగా చేసుకుని అధికారులు కూడా సభలో పది నిమిషాల పాటు కూర్చుంటే అనంతరం తొందరగా పని ఉందని చెప్పి వెళ్ళిపోతున్నారు. ఎప్పుడు బయటకు వెళ్దామా, ఇప్పుడు బస్సు ఎక్కుదామా అనే ఆలోచనలోనే ఉంటున్నారు. గ్రామసభకు రాని అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు ..? కలెక్టర్‌కు ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని .. ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్**

**పరకాల, జులై 1, ప్రభాతవార్త**

వరంగల్‌లో జులై 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ పిలుపునిచ్చారు. ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సోమవారం నడికూడ మండలం కౌకొండా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల జీవితాల్లో మార్పువస్తుందని, మాదిగలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కౌకొండ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మేకల నరేష్, అధికార ప్రతినిధిగా చుక్కా విరాట్, ఉపాధ్యక్షులుగా చుక్క రిషి, చుక్క స్టాలిన్, జన్నారపు అభిలాష, ప్రచార కార్యదర్శిగా జన్నారపు బన్నీ, కోశాధికారిగా మట్టెడ ప్రసాద్ ప్రభాష్, కార్యవర్గ సభ్యులుగా జన్నారపు అరుణ్, మేకల అనిల్, చరణ్, వినయ్, అవినాష్‌లను ఎన్నుకున్నారు.



## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## రాజధాని సర్వీస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆర్టీసీ డిఎం సురేష్**

**ఏటూర్‌నాగారం, జూలై 1, ప్రభాతవార్త:**

రాజధాని ఏసీ సర్వీస్ బస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిఎం సురేష్ అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్‌లో రాజధాని ఏసీ బస్ సర్వీస్‌ను ఆర్టీసీ డిఎం సురేష్ మరియు స్థానిక సీఐ అనుమలు శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, గ్రామ పంచాయతీ అధికారి రఘులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం సురేష్ మాట్లాడుతూ ఏసీ సర్వీస్ ఏటూర్‌నాగారం నుండి ఉదయం 11. గంటలకు బయలుదేరి ఉప్పల్ వరకు నడపబడుతుందని మరియు సాయంత్రం 5. గంటలకు ఏటూర్‌నాగారం నుండి హన్మకొండ వరకు బస్సు సర్వీస్ నడపబడుతుందని తెలిపారు. ఏసీ బస్సు చార్జీల వివరాలు ఏటూర్‌నాగారం నుండి ఉప్పల్ వరకు 420, ఏటూర్‌నాగారం నుండి హన్మకొండ వరకు 280 చార్జీలు కలవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్ సత్తయ్య, శంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్జల్, పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు.



## సీఐ, ఎస్ఐలను సన్మానించి ఓడ బలిజ సంఘం

**ఏటూర్‌నాగారం, జూలై 1, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో నూతనంగా విధుల్లో చేరిన సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్‌లను సోమవారం ఓడబలిజ సంఘం నాయకులు మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓడ బలిజ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనంద్, రాష్ట్ర నాయకులు గార పోశాలు, పోట రమణయ్య, మహేష్, పెద్దన్న, నాగేశ్వరరావు, లచ్చబాబు, మహేష్, వీరన్న, రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ బస్సు మోటర్ సైకిల్ ఢీకొని ఒకరి మృతి

**పరకాల, జులై 1, ప్రభాతవార్త**

స్కూల్ బస్సు మోటర్ సైకిల్ ఢీకొని ఒకరు మృతిచెందిన సంఘటన సోమవారం సాయంత్రం పరకాల మండలంలోని పైడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పైడిపల్లి గ్రామానికి చెందిన నాగుర్ల రాజయ్య(70) పరకాల నుంచి స్వగ్రామానికి వెళ్లే క్రమంలో గ్రామ శివారులోని మూలమలుపు వద్ద స్కూల్ బస్సును మోటర్ సైకిల్ ఢీకొని ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పరకాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ రవిరాజు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ప్రజలు తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలి..**

**-ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా తగు చర్యలు చేపట్టాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, విద్యా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ,



ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వానకాలం మొదలైనందున అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో సీజనల్ వ్యాధులు, ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలుషిత నీరు, కలిషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, కామెర్లు వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. డయేరియా సోకిన వ్యక్తులు వాంతులు, విరోచనాలు సంభవిస్తాయని తద్వారా అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ప్రధానంగా ఆరు శాఖల అధికారులు గ్రామస్థాయిలో ప్రజలు ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో నీటి కులాయిలు వద్ద నీరు నిలవడం, మంచినీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షపునీరు నిల్వలు ఉండకుండా దోమలు, ఈగలు ప్రభల కుండా ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాల్లో దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేయా లని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. సాధారణంగా జూలై, ఆగస్టు నెలలలో నీటి కలుషితమై డయేరియా కేసులు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని గ్రామస్థాయిలో ఆశ వర్కర్ల ద్వారా డయేరియా సోకిన వ్యక్తులు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు అలాగే తక్షణమే సమీపంలోని ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందాలని సూచించారు. ఓఆర్ఎస్, జింక్ ట్యాబ్లెటు వినియోగం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. విషపు జంతువుల బారినా పడిన ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని పరిశుభ్రతపట్ల అవగాహణ కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఒ నారాయణరావు, డిఆర్డీఓ నారాయణరావు, సంక్షేమ అధికారి అవంతిక, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీఈఓ రాజేందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, జూలై 1, ప్రభాతవార్త*



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు అధ్యక్షతన రైతు మహజన సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగాద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. రైతుబంధు అమలు పథకం తీరుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి రైతు భరోసా రుణమాఫీ అమలు జరుగుతుందని అన్నారు. రియల్ ఎస్టేట్ గుంట కలిగిన గుట్టలకు చెరువులకు గుంటలకు రైతు సహాయం ఇవ్వమని అన్నారు. 5 ఎకరాల నుండి పది ఎకరాలు భూములు కలిగిన రైతులకు రైతుబంధు అందిస్తామని తెలిపారు. రైతుల నుండి సలహాలు తీసుకున్న తర్వాతే రైతులకు విరకాల సహాయం అందిస్తామని తెలిపారు. సాగు చేసుకునే రైతులకే లబ్ధి చేకూరేలా వ్యవసాయ రుణాలు అందజేస్తామని తెలిపారు. కౌలు రైతులకు సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వంకటేశ్వర్లు, జడ్పీటిసి సాయిని విజయ-ముత్యం, ఎంపీపీ పున్నం లక్ష్మీ-రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు గుటోజు కృష్ణయ్య, మోడం ఉమేష్ గౌడ్, మైస భిక్షపతి, సుదరబోయిన ఓం ప్రకాష్, కేశిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పట్టం శంకర్, పత్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 10ఎకరాల వరకు రైతు భరోసా అందజేయాలి

**-ప్రత్యేక మహాజన సభలో రైతులు**

*పరకాల, జూలై 1, ప్రభాతవార్త*



10 ఎకరాల వరకు రైతు భరోసా అందజేయాలని పలువురు రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.పరకాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని రైతు వేదికలో రైతు భరోసా పథకంపై పలు సూచనలు సలహాల కోసం ప్రత్యేక మహాజన సభను నిర్వ హించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశానుసారం ముఖ్య అతిథిగా డిసిఓ నాగేశ్వర్ రావు హాజరయ్యారు.ఆయన అక్కడ ఉన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు భరోసా పథకం కోసం సలహాలు సూచనలు చేయాలని వారిని కోరారు.దీంతో సమావేశానికి హాజరైన పలువురు రైతులు మాట్లాడుతూ తప్పకుండా 10 ఎకరాల వరకు రైతు భరోసాను అందజేయాలని అన్నారు.వ్యవసాయ నిమిత్తం ఐటి కట్టే వారికి కూడా మినహాయింపు ఇవ్వాలని,దానివల్ల చాలామంది రైతులు నష్టపోయే ప్రమాదముందని తెలిపారు.అలాగే రూ.7500 రైతు భరోసా కింద అందజేయాలని కోరారు.అలాగే కౌలు రైతులకు రైతు భరోసా అందే విధంగా చూడాలని కొందరు రైతులు డిసిఓ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య, వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కార్యదర్శి కోడేల రమేష్,రైతులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అంద జేయటం జరిగింది. ఈ సంద ర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గత ఏడాది నుండి తమ వ్యక్తిగత అవసరాల కోసం లోన్స్ పెట్టుకోగా వ్యక్తిగత ఖాతాలలో జమ కావటం లేదని, జీవో నెంబర్ 165 ప్రకారం జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ ప్రతి నిధులు సేవా నాయక్, రమణారెడ్డి, నక్క తిరుపతి, అయిత తిరుపతి, కృష్ణప్రసాద్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య యత్నానికి పాల్పడిన అశ్వరావుపేట ఎస్ఐ శ్రీనివాస్

**-హైదరాబాద్‌లో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న శ్రీనివాస్**

**-స్వగ్రామం నారక్కపేటలో విశాదఛాయలు**

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది**

*నల్లబెల్లి, జూలై 1, ప్రభాతవార్త*

ఉమ్మడి ఖమ్మం జిల్లా అశ్వరావుపేట పోలిస్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తు న్న శ్రీరాముల శ్రీనివాస్ నాలుగు రోజుల క్రితం తన సర్వీస్ రివాల్వర్‌ను సంబంధిత ఉన్నతాధికారికి అప్పగించి వెళ్లి ఆదివారం క్రిమీ సంహారక మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడటంతో గమనించిన సంబంధిత శాఖ అధికారులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ




శ్రీనివాస్, మనస్థాపానికి గురై ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలిసింది. తాను ఎందుకు మన స్థాపానికి గురయ్యాడో కారణాలు తెలియాల్సి ఉందని పోలీసు ఉన్నతాధికారులు స్థానికులు పేర్కొంటు న్నారు. ఇదిలా ఉండగా అశ్వరావుపేట ఎస్ఐగా విధులు కొన సాగిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నా రక్కపేట గ్రామానికి చెందిన శ్రీరాముల కొమురయ్య-రాజీరమ్మ దంపతుల కుమారుడు చిన్ననాటి నుండి ఏదో సాధించాలనే తపనతో కష్టపడి ఇష్టంగా విద్యతో పాటు వివిధ



క్రీడల్లో కొనిగా పట్టు సాధించి ఉత్తీర్ణత సాధించడంతో పాటు పోలీస్ కొలువులో ఎస్ఐగా స్థానం సంపాదించుకున్నాడు. ఈ నేపథ్యంలో గ్రామస్తులతో పాటు సన్నిహితులు, స్నేహి తులు, పోలీస్ శాఖలోని అందరితో స్నేహ బంధాలను పెంపొందించు కున్నాడు. తన అక్క కూతురు కృష్ణవేణిని వివాహం చేసుకున్నాడు. శ్రీని వాస్‌కు 8 సంవత్సరాల కూతురు, ఆరు సంవత్సరాల అబ్బా యి ఉన్నాడు. ఇదిలా ఉండగా శ్రీనివాస్ పలు సేవా కార్య క్రమాల్లో తనవంతు సహాయం అందించే వాడని కుటుంబంతో పాటు ఇతరులతో ఏనాడు గొడవ పడ లేదని అందరి తలలో నాలికలా ఎప్పుడు నవ్వుతూ ఉండేవాడని గ్రామస్తులు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

**-నారక్కపేటలో విశాదచాయలు....**

అశ్వరావుపేటలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ శ్రీరా ముల శ్రీనివాస్ ఆత్మ హత్యకు పాల్పడటంతో మండలం లోని నారక్కపేట గ్రామంలో విశాద చాయలు అలుముకున్నాయి. ఉన్నతాధికారుల ఒత్తిళ్లే కారణమా..? అనే కోనంలో గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఏదేమైనప్పటికి ఆత్మహత్యకు పాల్పడి ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని గ్రామస్తులు కన్నీటి పర్యాంతంతో కోరు తున్నారు.



**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది....**

అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ క్రిమీసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుండగా శ్రీనివాస్ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్ పరామర్శించడంతో పాటు శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎర్రోల్ల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరు పోలీసు ఉన్నతాధికారుల వేదింపుల వల్లే అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడ్డారని దీనికి ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఎస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని దళిత నాయకుడిగా, ఉప ముఖ్యమంత్రిగా ఉన్న బట్టి విక్రమార్క జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తు న్న దళిత బిడ్డ ఎస్ఐ శ్రీనివాసులు ఆత్మహత్యకు పాల్పడటం బాదాకరమని దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం బేషరతుగా సమాదానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం శ్రీనివాస్ కుటుంబానికి వారు ధైర్యాన్ని నింపారు. ఆత్మహత్య యత్నానికి గల కారణాలపై ప్రభుత్వం వెంటనే న్యాయ విచారణ జరపాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# గ్రీవెన్స్ అర్జీలకు పరిష్కారం చూపాలి

### ప్రజల నుంచి అర్జీల వెల్లువ
### స్వీకరించిన బల్దియా కమిషనర్

పోచమ్మ మైదాన్, జూలై 01, (ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగర సంస్థలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ (ప్రజావాణి)లో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.





ముఖ్యంగా హైదరాబాద్ ప్రజావాణిలో జిడబ్ల్యుఎంసికి సంబంధించిన వినతులపైప్రత్యేక చొరవ చూపి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. విభాగాల వారీగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు .. ఇంజనీరింగ్ 25, హెల్త్, శానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్ 09, టౌన్ ప్లానింగ్ 41 మొత్తం 81గా అధికారులు వెల్లడించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నగర పర్యటన విజయవంతం కావడంతో అధికారులు సిబ్బంది తమవంతు పాత్ర పోషించారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

### బల్దియాలో ఘనంగా పదవీ విరమణ మహోత్సవం
### విరమణ పొందిన పలువురు అధికారులు, ఉద్యోగులు
### ఆత్మీయ వీడ్కోలు పలికిన బల్దియా

పోచమ్మ మైదాన్, జూలై 01, (ప్రభాతవార్త

బల్దియాలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ సిటీ ప్లానర్ సిహెచ్.ప్రకాశ్‌రెడ్డి తోపాటు పిహెచ్ వర్కర్లు ఎస్.సుశీల, ఎం.సులోచన, హెల్పర్ ఎన్.లింగయ్య పదవీ విరమణ పొందారు. వీరి సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జనగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై పదవి విరమణ పొందిన ఉన్నతాధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉన్నత అధికారులు,



ఉద్యోగులు ఉన్నతిని వారి ఔదార్యంతో పాటు విధి నిర్వహణలో వారు అందించిన నిస్వార్థమైన సేవలను ప్రశంసించారు. వారంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి భరోసా ఇచ్చిన సిఎంకు కృతజ్ఞతలు

### మంత్రి కొండా సురేఖ, నగర మేయర్

పోచమ్మ మైదాన్, జూలై 01, (ప్రభాతవార్త

వరంగల్ పర్యటనలో జిల్లా ప్రజలకు గొప్ప భరోసాను కల్పించినందుకు గాను అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత వేగంగా పురోగమిస్తున్న వరంగల్ నగరం ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నగర పురోగతికి కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సిఎంను వారు కోరారు. వరంగల్ మహానగర సమగ్రాభివృద్దే ధ్యేయంగా రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ముఖ్యంగా అభివృద్ధి పనులను సమీక్షించేందుకు గాను తాను మరోసారి వరంగల్ పర్యటనను



సమీక్షించేందుకుగాను తాను మరోసారి వరంగల్ పర్యటనకు వస్తానని సిఎం తెలిపారు. వరంగల్ పురోగతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.

## సానుకూల జీవనంతో మంచి ఆరోగ్యం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 1 (ప్రభాతవార్త :

సానుకూల జీవనంతో మంచి ఆరోగ్యం అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. కేయూ కమిటీ హాల్లో ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన కమతాన్ ఎం.సుజాత, ఉద్యోగ విరమణ సమావేశం సోమవారం నిర్వహించగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగ విరమణతో దొరికిన ఆ కాస్త సమయాన్ని కుటుంబం కొరకు వ్యక్తిగత ఆసక్తులు, ఆరోగ్యం కొరకు వెచ్చించాలని అన్నారు. మంచి జీవన విధానంతో ఉండాలని తెలిపారు. విశ్వవిద్యాలయంనుంచి మంచి మంచి ఉద్యోగులు ఉద్యోగ విరమణ చెందడం ఒకింత బాధాకరం అన్నారు. ప్రస్తుత ఉద్యో గులు వారివారి ఉద్యోగ అలవాట్లను అలవర్చు కోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అకాడమిక్ ఆడిట్ డీన్ ఆచార్య జి.హనుమంతు, ఫైనాన్స్ ఆఫీసర్



తోట రాజయ్య, సహాయ రిజిస్ట్రార్‌లు డాక్టర్ కోలా శంకర్, డాక్టర్ మహమ్మద్ హబీబుద్దీన్, సూపరింటెండెంట్ ఎం.భాస్కర్, ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులు సుజాత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం శాలువా, జ్ఞాపికతో సుజాతను సన్మా నించారు.

# వరంగల్ వార్త

## ప్రకృతి పరిరక్షణ అందరి బాధ్యత


నర్సంపేట, జూలై 1, (ప్రభాతవార్త



వాతావరణ సమతుల్యతను కాపాడటం కోసం ప్రకృతిని అందరు పరిరక్షించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాతావరణ సమతుల్యతను కాపాడటం కోసం మొక్కలను నాటాలన్నారు. రోజు రోజుకు అంతరించిపోతున్న భూగర్భ జలాలను పరిరక్షించుకోవాలంటే విరివిగా మొక్కలు నాటాలని, జీవకోటి మనగడ, భవిష్యత్ వాతావరణంపైనే ఆధారపడి ఉందని ఇందుకోసం మొక్కలు నాటి పశుపక్ష జాతులను రక్షించుకోవాలన్నారు. అనంతరం మండలంలోని రాజుపేట, గార్లగడ్డతండా గ్రామాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపిపి మోతె కళావతి, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ఇద్దరు ఎమ్మెల్సీలు..!

మొదటి పేజి తరువాత



బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, బండ ప్రకాశ్‌లు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. త్వరలో వారు కారు దిగి హస్తం పార్టీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే జిల్లాకు చెందిన కడియ శ్రీహరి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో పాటు పలువురు టీఆర్ఎస్ కౌన్సిలర్లు, సీనియర్ నేతలు కారు దిగి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, శనివారం సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ సారయ్యతో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కొంత సేపు ఏకాంతంగా చర్చించినట్లు తెలిసింది. తాజాగా సోమవారం ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ కూడా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దీంతో వీరిద్దరు పాటు ఒకేసారి 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను చేర్చుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్,(ప్రభాతవార్త:



ధరణి పెండింగ్ దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా లోని ధరణి పెండింగ్ సమస్యల ప్రగతిపై మండలాల వారిగా తహసిల్దార్‌లతో సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు 792 దరఖాస్తులను పరిష్కరించగా పెండింగ్‌లో ఉన్న 2962 దరఖాస్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, అబిడ్ అలీ, పర్యవేక్షకులు విశ్వనారాయణ, అన్ని మండలాల తహసిల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మహిళా రైతు ఆత్మహత్యాయత్నం..!

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లా కలెక్టరేట్‌లో ఓ మహిళా రైతు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కలకలం రేపింది. ఇటీవలే భూ వివాదం నేపథ్యంలోనే ఓ రైతు పురుగుల మందుతాగి కలెక్టరేట్ భవనంపైకి ఎక్కి బలవన్మరణానికి ప్రయత్నించాడు. ఆసంఘటన మరువక ముందే తాజాగా జనగామ జిల్లా నర్మెట మండలానికి చెందిన దేవులపల్లి జ్యోతి తన వ్యవసాయ భూ సమస్య విషయమై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడంతో కలెక్టరేట్‌లోని అధికార వర్గాల్లో ఆందోళన కలిగించింది. సంఘటనకు సంబంధించిన వివరాల ఇలా ఉన్నాయి.. భూ వివాదం విషయమై దేవులపల్లి జ్యోతి గత కొద్దిరోజులుగా అధికారుల చుట్టూ తిరిగినా వారు పట్టించుకోవడం లేదని మనస్థాపం చెంది సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. ఇది గమనించిన పోలీసులు వెంటనే ఆమెను అడ్డుకున్నారు. కాగా, అప్పటికే ఇంటివద్ద నిద్రమాత్రలు మింగి ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జ్యోతి వచ్చినట్లు తెలిసింది. జ్యోతిని చికిత్స నిమిత్తం జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



**-భూమి కబ్జావిషయమై ఆత్మహత్యాప్రయత్నం..:**

దేవులపల్లి జ్యోతి తండ్రి దేవులపల్లి శ్రీహరి జ్యోతిపేరిట 1ఎకరం 4గుంటల భూమిని పట్టా చేశారని, ఆ తదుపరి నర్మెట కాంగ్రెస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జంగిటి అంజయ్య ఇట్టి భూమిని లక్ష్మయ్య నుంచి కొనుగోలు చేశానని ఆ భూమిని స్వాదీనం చేసుకొని కబ్జాలో ఉన్నాడని తెలిపారు. కాగా, ఈ విషయం జ్యోతి తెలుసుకుని భూమిలోకి వెళ్లి అంజయ్యను అడుగా నేను కొనుగోలు చేశాను ఏమి చేసుకుంటావో చేసుకో అని బెదిరిస్తున్నాడన్నారు. దీంతో జ్యోతి ఆత్మహత్యాయత్నానికి పూనుకొని తన ఇంటివద్దనుంచే ముందుగా పది నుంచి పదిహేను డోలో టాబ్లెట్స్ వేసుకొని జనగామ కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ ప్రారంభం కాకముందే కాన్ఫరెన్స్ హాల్ ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేయగా అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు పెట్రోల్ డబ్బాను లాక్కొని జ్యోతిని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా, ప్రస్తుతం జ్యోతి పరిస్థితి నార్మల్‌గా ఉందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**-అధికారులను, ప్రజలను తప్పుదోవపట్టించడం సమంజసం కాదు..:**

జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆత్మహత్యాయత్నం చేసిన దేవులపల్లి జ్యోతి భూమి విషయంపై జిల్లా కలెక్టరేట్ అధికారులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనగామ జిల్లాలోని నర్మెట మండలకేంద్రానికి చెందిన దేవులపల్లి జ్యోతి తనకు నర్మెట గ్రామశివారులోని సర్వే నెం.201/బి/1 విస్తీర్ణం ఎ.0-22గుంటల భూమికి పట్టాదారు పాస్‌బుక్ నెంబర్ టి23090030043 ఇది వరకే జారీ చేయబడిందన్నారు. మోఖా విషయంలో సదరు దేవులపల్లి జ్యోతి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జనగామలో ఓఎస్ నెం.1582/2022 ద్వారా దావాకూడా వేసినట్లు పేర్కొన్నారు. కానీ సివిల్‌కోర్టులో ఉన్న భూమి సమస్య పరిష్కారం రెవెన్యూ శాఖ పరిధిలో లేనప్పటికీ పలువురు సివిల్ కోర్టులో ఉన్న భూ సమస్య పరిష్కారమునకై అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించడం సమంజసం కాదని పేర్కొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జనగామ టౌన్, జూలై 1 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 1994-95బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని వడ్లకొండ రోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 30సంవత్సరాల తరువాత కలుసుకున్న వారు వారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు వేణుగోపాల్, సీఎస్.రాజరత్నం, రవీందర్, విమలదేవి హాజరయ్యారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు చిన్ననాడుచెప్పిన విషయాలను, బోధనలను గుర్తుచేశారు. ఏ రంగంలో కొనసాగుతున్నప్పటికీ భవిష్యత్‌లో మంచి పేరు అభివృద్ధిని, కీర్తిని సాధించాలని వారు సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి చిలిపి చేష్టలను గుర్తుచేసుకొని తమ సంతోషాన్ని ఒకరినొకరు పంచుకున్నారు. ప్రతీ సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుని తమతమ కష్టాలను సంతోషాలను పంచుకోవాలని తీర్మానించుకున్నారు. అనంతరం వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులకు మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు గొట్టం రజిత, అరుణ, జ్యోతి, మంజుల, రమ, మాధవి,కౌసల్య, సరోజిని, శైలజ, అనిత, లావణ్య, లక్ష్మీ, సునీత, ఈశ్వరి, రాజమణి, ఇందిర, కవిత, ధనలక్ష్మీ, పెద్దోజు జగదీష్, ఆరుట్ల భగవాన్‌రెడ్డి, అనిల్, సంపత్, బుస్సా శ్రీను, భాస్కర్, నరేందర్, భిక్షపతి, మాచర్ల మహేష్, వరప్రసాద్, బొడ్డు శ్రీను, ఆంజనేయులు, మురళి, ప్రశాంత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

*జనగామ టౌన్, జూలై 1 ప్రభాతవార్త :*



దేశ సమగ్రతకు పురోగాభివృద్దికి పాటుపడిన మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో డాక్టర్స్‌డేను పురస్కరించుకుని సోమవారం సాయంత్రం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా డాక్టర్ మాచర్ల భిక్షపతి హాజరై మాట్లాడారు. సమాజంలో డాక్టర్ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. శ్రద్దతో చదువుకొని ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు అధ్యక్షత వహించగా అధ్యాపకులు వెంకటేశ్వర్లు, మధు, సుమంత్, లక్ష్మయ్య, సోమేశ్వరచారి, నాజియా సుల్తానా, స్టాఫ్‌నర్స్ పావని, డిప్యూటీ వార్డెన్ సల్మాన్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన బీజేపీ గిరిజన మోర్చ నాయకులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ ఆధ్వర్యంలో సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను కలిసారు. ఈసందర్భంగా వారు జనగామజిల్లాలో ట్రైబల్స్ దాదాపు 60నుంచి 70వేల మంది గిరిజనులు జీవనం సాగిస్తున్నారని, గిరిజనులకు పరిపాలన సౌలభ్యం కొరకు గిరిజన సంబంధిత కార్యాలయం, (డీటీడబ్ల్యూఒ), (ఎటీడబ్ల్యుఒ) ట్రైబల్ సంబంధిత అధికారులను నియమించాలని కలెక్టర్‌కు మెమోరాండం అందచేశారు. ఈకార్యక్రమంలో గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు బానోతు రాంకోటి నాయక్, రాష్ట్ర నాయకులు దేవర ఎల్లయ్య, గుగులోతు మధు, అవినాష్‌నాయక్, తిరుపతి, మధు, అజయ్‌నాయక్, సునావత్‌రవి తదితరులు పాల్గొన్నారు.

## కవితోత్సవంలో భుజేందర్‌కు సన్మానం

*పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామం సూర్యాపేట పట్టణంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ 136వ శతాధిక కవి సమ్మేళనంను సోమవారం నిర్వహించారు. ఈ జాతీయ కవి సమ్మేళనంలో గ్రామానికిచెందిన పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు, కవి కళాకారుడు మాన్యపు భుజేందర్ పాల్గొని కలాలు గలాలు కలగలిపి వస్తున్నాయి అనే కవితా పఠనం చేయగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెరసం రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర సాహిత్య అకాడమి సలహాదారులు నాలేశ్వరం, శంకరం, అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, వేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, ఈశ్వరి భూషణం, చిట్టె లలిత, శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొతుగంటి వీరాచారి తదితరులు మాన్యపు భుజేందర్‌కు ఘనసన్మానం చేశారు. ఈసందర్భంగా భుజేందర్ మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అంతర్జాతీస్థాయిలలో సాహిత్యకార్యక్రమాలు నిర్వహిస్తున్న దేశంలోనే అతిపెద్ద సాహిత్యసంస్థ శ్రీశ్రీ కళావేదికేనని అన్నారు. ఈసందర్భంగా శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులకు అభినందనలు,ధన్యవాదాలు తెలియచేశారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

*పాలకుర్తి, జూలై 1 ప్రభాతవార్త :*



పాలకుర్తిలో ల్యాండ్ స్లాబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, డాక్టర్ భూక్య రవిరాథోడ్, డాక్టర్ ఆవిరినేని అపర్ణ, డాక్టర్ సంజయ్, మహేందర్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షుడు లయన్ మాచర్ల పుల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ డాక్టర్ బీసీ రాయ్ జన్మదినం పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డాక్టర్స్‌డే మా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, సేవా తత్పరులైన డాక్టర్లను సన్మానించడం వల్ల వృత్తిని గౌరవించడం అని తెలిపారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని 14మంది వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో జోన్‌చైర్మన్ లయన్ బజ్జూరి వేణుగోపాల్, చార్టర్ అధ్యక్షులు లయన్ ఎర్రబెల్లి రాఘవరావు, పల్లెపాటి జైపాల్‌రావు, క్లబ్ కార్యదర్శి లయన్ చిదురాల మహేందర్, కోశాధికారి లయన్ పబ్బ సంతోష్, పన్నీరు సారంగపాణి, కృపాకర్, గజ్జి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోరు బోలి లంబాడీల భాషను జాతీయ భాషగా గుర్తించాలి

*జనగామ టౌన్, జూలై 1 ప్రభాతవార్త :*



లంబాడీ భాషను ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలని సోమవారం ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించ తలపెట్టిన గోరు బంజారా జాతీయ సమ్మేళనంను ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవమైన జూలై 1వ తేదీనుంచి దేశవ్యాప్త మహోద్యమానికి బంజరాలను సన్నద్ధం చేయడం కోసం ఈ సమ్మేళనం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ ఏరియాలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండవ వార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత అధ్యక్షత వహించగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజ్మీర స్వామినాయక్‌జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లానుంచి వివిధ మండలాల నుంచి లంబాడీ గిరిజన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు భారీ ఎత్తున జాతీయ సమ్మేళనం తరలివెళ్లుతున్నామన్నారు. దేశంలో 15రాష్ట్రాలలో 20కోట్ల మంది బంజారాలు వివిధ పేర్లతో పిలువబడుతు సంస్కృతి సాంప్రదాయ వేషధారణ భాష ఒక్కటే కలిగి ఉన్నదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం లంబడీ బంజార గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలని కోరారు.

# మౌళిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, జూలై 1, ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామం, పట్టణాలలో మౌళిక వసతుల కల్పనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యదర్శి రజిత అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలో ఉన్న సమస్యలను తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. దీంతో కార్యదర్శి రజిత గ్రామ సమస్యల్లో ముఖ్యమైన సమస్య అయిన అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారి సమస్య తీవ్రంగా ఉండటంతో పాటు కొండాపూర్ శివారు గ్రామాలైన మురళినగర్, గణేష్‌నగర్ గ్రామాలు వర్షాకాలంలో నడువడానికి వీలు లేకుండా బురద మయం కావడంతో రహధారి సరిగ్గా లేక జన సంబంధాలకు దూరం అవుతున్నారని అదేవిధంగా గ్రామంలోని మంచినీటి వసతి పక్కా గృహాలు లేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని ఆమె గ్రామస్తుల సహకారంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే దొంతి గ్రామ సభలో మాట్లాడుతూ త్వరలో గ్రామానికి సంబంధించిన



అంతర్గత రోడ్లు, మురళినగర్, గణేష్‌నగర్‌లకు సంబంధించిన ప్రధాన రహదారులను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా నివేదికలు తయారు చేసి వచ్చే వేసవి లోపు రహదారులన్ని పూర్తి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు ఆరు లక్షల రూపాయల విలువ చేసే ఇందిరమ్మ ఇండ్లు, బీసీలకు ఆరు లక్షల విలువ చేసే ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరి చేయిస్తుందని మంజూరి అయిన అనంతరం అర్హులందరికి పక్కా ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని ఆయన హామి ఇచ్చారు. పోడు భూ ములు పట్టాల విష యంలో గ్రామస్తులు తమ అర్జీలను ఎమ్మెల్యేకు ఇవ్వడంతో స్పందించిన ఎమ్మెల్యే దొంతి రాజకీయాలకు అతీతంగా గతంలో గిరిజనులకు హక్కు పత్రాలు ఏవిధంగా ఇవ్వడం జరి గిందో అదేవిధంగా మిగిలిన వారికి హక్కు పనరతాలు ఇవ్వడం జరుగు తుందన్నారు. గిరిజనేతరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎవరితో ఒత్తిళ్లు లేకుండా స్నేహ పూర్వక వాతావరణంలో పోడు భూములను గతంలో సేధ్యం చేసుకుంటూ ఉన్న విధంగానే ప్రస్తుతం సేధ్యం చేసుకోవచ్చని దీనిపై ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన పేర్కొన్నారు. గిరిజనేతరులకు హక్కు పత్రా లతో పాటు పట్టాలు ఇచ్చే విషయంలో ఇపనపటి వరకు ఏ నిర్ణయం జరుగ లేదని దీనిపై రాభోయే అసెంబ్లీలో చర్చించి దాని పరిష్కారం వైపు ఏవిధంగా ఉంటుందో ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతామని ఆయన హామి ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యా ర్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలల సమస్యపై విద్యార్థులను, ఉపాధ్యా యులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఇరిగేషన్ ఏఇ పవిత్ర, ఎంపిడివో నర్సింహమూర్తి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట, జూలై 1, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నర్సంపేటలో 1990-1991 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినులందరూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నర్సంపేట పద్మశాలి సంఘంలో ఏర్పాటు చేసుకున్నారు.33 సంవత్సరాల తరువాత ఏర్పాటు చేసుకున్నటువంటి ఆత్మీయ సమ్మేళనానికి నర్సంపేటలో చదువుకొని వివాహానంతరం ఎక్కడెక్కడో స్థిరపడినటువంటి అందరూ హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, నర్సంపేట ఇంకా అనేక చుట్టూ గ్రామాలు పట్టణాల నుండి సుమారు 50 మంది స్నేహితులు విచ్చేసి మూడు దశాబ్దాల అనంతరం చూసినటువంటి స్నేహితులందరూ ఆనందంతో ఉప్పొంగి ఆత్మీయ ఆలింగనంతో కళ్ళలో ఆనందభాష్పాలు నిండుకొని సంతోషంగా ఒక పండుగ వాతావరణం నెలకొన్నది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వన ప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామిని ఆహ్వానించడం జరిగింది.ఎందుకంటే ప్రకృతి మరియు పర్యావరణ రక్షణ పట్ల ఎంతో అవగాహన చేస్తూ అనేక అవార్డులు పొందినటువంటి రామస్వామిని పూల బోకేలు శాలువాలతో సన్మానించి వన ప్రేమకి మొక్కను కానుకగా అందించి అందరూ సంతోషించారు.తదనంతరం గోక రామస్వామి మాట్లాడుతూ వారు పొందినటువంటి అవార్డులు ప్రకృతిని రక్షించాలనేటువంటి వారి యొక్క కృషి,అంతేకాకుండా వారు అనేక కళలను ప్రదర్శించి సబ్బులపై వారు చెక్కిన చిత్రలేఖనం వారు చేసిన కృషి ఢిల్లీ వరకు చేరింది.ప్రతి మనిషిలో అనేక కళలు ఉంటాయని వాటిని బయటికి తీసి అందులో నిష్ణాతులు కావాలని తద్వారా చదువుకున్న పాఠశాలకు,ఊరికి మరియు దేశానికి గుర్తింపు తేవాలని వారి ద్వారా మంచి సందేశాన్ని తెలుసుకోవడం జరిగింది.తదనంతరం వారి గుర్తుండిపోయేటువంటి విధంగా అందరికీ కలిసి దిగినటువంటి ఫోటోస్ ఫ్రేమ్ కట్టించి మరియు కప్పుల మీద అదే గ్రూప్ ఫోటోను ప్రింట్ చేయించి అందరికీ అందరూ రిటర్న్ గిఫ్ట్‌గా తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రజిని, ఉమా, మీనా, ఆకుల రమాదేవి, మంజుల, సునీత, భాగ్య, రేణుక, అనిత, సుజాత, శ్రీలత, గోక కవిత, విజయలక్ష్మి, మొదలైన 50మంది స్నేహితులు ఈ కార్యక్రమానికి రావడం జరిగింది.

## పాఠశాలను కాపాడాలంటూ కలెక్టర్‌కు వినతి

చెన్నారావుపేట,జూలై 1, ప్రభాతవార్త



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కాపాడాలంటూ మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.ఈ మేరకు కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు జిల్లా కలెక్టర్‌ను సోమవారం కలిసి పాఠశాల స్థితిగతులను వివరించారు.ఈ సందర్భంగా కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండీ భాషమీయా మాట్లాడుతూ గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా బడి భవనాలు పూర్తిగాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వర్షం వస్తే బడి నిండా నీరు నిలిచి విద్యార్థులు నడవడానికి ఇబ్బంది పడుతున్నారని వారు కలెక్టర్‌కి వివరించారు.ఇట్టి సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారదదేవి స్పందించి డీఈఓ స్థానిక విద్యాధికారులతో మాట్లాడి పాఠశాల అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికలతో పాఠశాలను అభివృద్ధి చేయించాలని అధికారులకు సూచించినట్లు వారు తెలిపారు. కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్, అడ్వైజర్ ఊడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, సభ్యులు కాస రాకేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, జూలై 1, ప్రభాతవార్త



మద్దిమేడారం సమ్మక్క-సారలమ్మ జాతర చైర్మన్ గాదె సుదర్శన్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొంది తన స్వగ్రామం మామిండ్ల వీరయ్యపల్లికి చేరుకున్న విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం సుదర్శన్‌రెడ్డి ఇంటికి వెళ్లిపరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు అధైర్యపడకండి అని అన్ని విధాల అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి స్థానిక నాయకులు జట్టి రాంమూర్తి, రాజిరెడ్డి, జిల్లా మునేందర్, సంపత్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అక్షరలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

నర్సంపేట, జూలై 1,ప్రభాతవార్త



బాలాజీ విద్యాసంస్థలలో ఒక్కటైన అక్షర ద స్కూల్ మరియు ద్వారకపేటలోని గల బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే) పురస్కరించుకొని డాక్టర్స్ డే ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు డాక్టర్స్ వేషదారణలతో అందరిని అలరించారు.ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, టెజరర్ డాక్టర్ వనజ హాజరయ్యారు.ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి విద్యార్థులకు ఆరోగ్య సూచనలు ఇస్తూ డాక్టర్ వృత్తి యొక్క గొప్పతనాన్ని వివరించారు.ఎన్ని ఆటంకాలు ఎదురైనా రోగులకు సేవ చేయడంలోనే వారికి సంతృప్తి ఉంటుందన్నారు.వైద్యవృత్తి చాలా గొప్పది విద్యార్థులందరూ బాగా చదివి వైద్య వృత్తి చేపట్టాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా డాక్టర్ వేషాధారణలతో అలరించారు.ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, సిఎఓ సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...:** అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ డేను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్‌ను శాలువాతో సన్మానం చేసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషులను బ్రతికించే ఓ మహాశక్తి అన్నారు. ఆపదలో ఉన్న వారిని రక్షించడమే వారి కర్తవ్యమన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సిహెచ్‌ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు రమణ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్‌ఎంలు రజిత, విజయలక్ష్మి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులను సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు

నర్సంపేట, జూలై 1, ప్రభాతవార్త



డాక్టర్ల దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని వైద్య విధులు నిర్వహిస్తున్న నర్సంపేట ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ గోపాల్, ములుగు జిల్లా ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ జాన్సన్, డాక్టర్ మనోజ్‌లాల్, డాక్టర్ భారతి, సుజాతారాణి,, డా.ఉజ్వలలను ఏబీవీఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు, బీఆర్‌ఎస్‌వీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థి నాయకులు బొట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్లోని వివిధ గ్రామాల్లో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కల్లెపెల్లి సురేష్, దిడ్డి ప్రార్థసారథి, గుర్రం అజయ్, సదరం వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు పాలన యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రస్తుత ప్రభుత్వ వర్కింగ్ ఉద్యోగులకు 4 శాతం డీఏ ఇవ్వాలని, నగదు రహిత వైద్యంను ప్రవేట్, ప్రభుత్వ, కార్పోరేట్ ఆసుపత్రులలో అందజేయాలని,



పెండింగ్‌లో ఉన్న డీఎలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిటీ నివేదికను వెంటనే అమలు చేయాలని, పెన్షన్ కమ్యూనికేషన్ కాలపరిమితిని 15 నుండి 12 ఏళ్లకు తగ్గించాలని, 398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. క్రాంటీ బ్యూటరీ పెన్షన్ స్థానంలో పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య, నాయకులు గాథం పోచయ్య, లావుడ్యా రాంనాయక్, కట్ల రమణారెడ్డి, ఠాకూర్ విక్రం సింగ్, పుప్పాల రామారావు, పి నారాయణరెడ్డి, జూనుతుల రవీందర్‌రెడ్డి, బిక్కనూరి లక్ష్మణ్‌రావు, రామన్న, ధన్‌సింగ్, సత్యనారాయణరెడ్డి, అంజన్న, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.




**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ**

## ఉద్యోగ విరమణ కార్మిక కుటుంబానికి ఏఐటియుసి సన్మానం

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో సోమవారం ఉద్యోగ విరమణ చేసిన పంప్ ఆపరేటర్ గోలి గణపతిరెడ్డి కుటుంబాన్ని ఏఐటియసి ఫిట్ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన గోలి గణపతిరెడ్డి కుటుంబాన్ని శాలువా కప్పి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణిలో ఎనలేని సేవలు చేసిన గణపతిరెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కే తిరుపతిరెడ్డి, ఆంజనేయులు, ప్రకాష్, శ్రీకాంత్‌రెడ్డి, యు కుమారస్వామి, ఎన్ సత్తి, జన్న రాజు, ఈ సమ్మిరెడ్డి, కత్తెరసాల, టినారాయణరెడ్డి, శంకర్, శ్రీధర్, రవీందర్‌రెడ్డి, కే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి సంప్లమెంటరీ ఫెయిల్ అయిన విద్యార్ధులకు అవకాశం

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదవ తరగతి సంప్లమెంటరీ పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్ధులకు రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్ కోసం ఈనెల 8వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్ధులు వెరిఫికేషన్ చేయదలచుకున్నచో 1000 చలానా కట్టి సంబందిత ప్రధానోపాధ్యాయులకు అప్లికేషన్స్ ఈనెల 8 లోపు అందజేయాలన్నారు. రీ కౌంటింగ్ కోసం 500 చలానా తీసి సంబందిత ప్రధానోపాధ్యాయులకు సమర్పించాలన్నారు.

## పోయిన సెల్‌ఫోన్‌లను అప్పగించిన పోలీసులు

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదుగురు సెల్‌ఫోన్లను పోగోట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి రికవరి చేసి సంబందిత వ్యక్తులకు సీఐ నరేష్‌కుమార్ సోమవారం అందజేశారు. తాళ్లపల్లి లింగస్వామి, గురుకుంట్ల దేవేందర్, కరుణ రాజశేఖర్, తన్నీరు మాదవ, పడాల వినోద్‌లు తమ సెల్‌ఫోన్‌లను పోగోట్టుకోగా స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. పోర్టల్‌లో వారి వివరాలను పొందుపరచి అట్టి ఫోన్లను రికవరి చేసి అందజేయటం జరిగిందని సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. ప్రజలు తమ సెల్‌ఫోన్‌లను పోగోట్టుకున్న క్రమంలో తక్షణమే పోలీసులకు పిర్యాదు చేస్తే తగు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎస్‌ఆర్ డిజీ స్కూల్‌లో ఘనంగా డాక్టర్స్ డే

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని ఎస్‌ఆర్ డిజి పాఠశాలలో సోమవారం నేషనల్ డాక్టర్స్ డేను పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా బాలాజీ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ప్రశాంతి హాజరై డాక్టర్ల ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యవంతమైన సమాజంకు వైద్యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్ధులు చిన్ననాటి నుండి చదివి ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంకు ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్, విద్యార్ధులు పాల్గొన్నారు.




## ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద దీక్ష

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



వర్గీకరణ సాధనకై జూలై 07న ఇందిరాపార్క్ వద్ద ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో చేపట్టే దీక్షను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య కోరారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం దీక్షకు సంబందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎలుకటి రాజయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల 30 ఏళ్లు ఎస్సీ వర్గీకరణ జరగటం లేదని, వంగపల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో వర్గీకరణ సాధన కోసం హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద దీక్ష కార్యక్రమంను చేపట్టినందున అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణుకుంట్ల మహేష్, మేకల ఓంకార్, శీలపాక హరీష్, నరేష్, రేణుకుంట్ల రాము, సుమన్, భద్రయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసిలోకి టీబీజీకేఎస్ నేత

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*




తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు, సెంట్రల్ కమిటీ మెంబర్ బత్తుల వెంకటేశ్వర్లు సోమవారం తన అనుచరులతో కలసి భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో ఐఎన్‌టియసిలో చేరారు. యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య మాట్లాడుతూ ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆద్వర్యంలో కార్మిక సమస్యల పరిష్కారంకు చిత్తశుద్దితో పనిచేయటం జరుగుతుందని అన్నారు. కార్మిక సమస్యలు తెలిసిన సీఎండీ ఎన్ బలరాంను తిరిగి నియమించే విధంగా ప్రభుత్వంను సంప్రదించటం జరుగుతుందని, కార్మికులకు కోటి రూపాయల ప్రమాద భీమా, సింగరేణి స్కూల్స్‌లో నూతన సీబీఎస్‌ఈ సిలబస్ అమలు, డిపెండెంట్ వయోపరిమితి పెంపు, వడ్డీ లేని గృహ రుణంపై ఆంక్షలను తొలగించటం జరిగిందన్నారు. భూపాలపల్లి ఏరియాకు కొత్తగా ఎస్‌డిఎల్ యంత్రాలను తీసుకురావటం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు వేణుగోపాల్ యాదవ్, సిహెచ్ సదయ్య, రాజేష్‌ఠాకూర్, బ్రాంచీ నాయకులు బి రాములు, మహ్మద్ అలీం, శేషరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకుల వేలం పట్ల టీబీజీకేఎస్ నిరసన

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



తెలంగాణలోని బొగ్గు బ్లాకుల వేలంను వేయటాన్ని నిరసిస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆద్వర్యంలో సోమవారం భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిరసన కార్యక్రమంను చేపట్టారు. కేటికే ఓసీపీ 02 ఉపరితల గని వద్ద జరిగిన నిరసన కార్యక్రమంకు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నల్లవెల్లి సదానందం అధ్యక్షత వహించగా నిరసన అనంతరం గని మేనేజర్ కృష్ణప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు నిక్షేపాలను గుర్తించిన క్రమంలో వెలికితీసేందుకు అవకాశం కల్పించక పోవటం దురదృష్టకరమన్నారు. లక్షలాది మందికి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉపాధి ఇస్తున్న సింగరేణి సంస్థకు బ్లాకులను కేటాయించకుండా బహిరంగ వేలం వేయటం సరికాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు వారణాసి గౌరిపతిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి పత్రం

*భూపాలపల్లి, జూలై01, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమనాదుని సత్యనారాయణ బీసీ సమస్యల పట్ల కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బీసీ నిరుద్యోగ యవతీ యువకులు ఎలాంటి పనులు లేక తీవ్ర నిరాశకు గురవుతున్నారని, రెండు సంవత్సరాల క్రితం బీసీ రుణాల కోసం ధరఖాస్తు చేసుకోగా నేటి వరకు వారికి రుణాలు మంజూరు కాలేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించుటకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# బయ్యారం పెద్దచెరువు ప్రధాన కాలువ మరామత్తులు చేపట్టాలి

బయ్యారం,జూలై1,ప్రభాతవార్త



బయ్యారం పెద్దచెరువు ప్రధాన కాలువ శాశ్వత మరామత్తు పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం నిడికొండ చంటి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ పెద్దచెరువు అభివృద్ధి పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. చెరువు ప్రధాన కాలువలైన ఏడు బద్రల కాలువ, గుండ్లోరి కాలువ తదితర కాలువలను పూర్తిస్థాయిలో మరామత్తులు చేయడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రతియేటా తాత్కాళికంగా మరామత్తులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు. దీనివల్ల ఆయకట్టు చివరి రైతులకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం పెద్దచెరువు ప్రధాన కాలువ మరామత్తు పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. నంబూరి మధు, వల్లాల వెంకన్న, యాకుబ్, తిరుపతిరావు, మోహన్‌రావు, పురుషోత్తం, వెంకన్న పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం,జూలై1,ప్రభాతవార్త



దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసి రెండు పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే ప్రదర్శన, సదస్సును జయప్రదం చేయలని పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డికొమురయ్య తొలి అమరుడన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తుచేశారు. జిల్లా నాయకులు జక్కుల యాకయ్య, ఊకే పద్మ, సబ్‌డివిజన్ నాయకులు రామగిరి బిక్షం, నేతగాని రాకేష్, నాయకులు సంగయ్య, ఐలయ్య, యుగేందర్, నాగేశ్వర్‌రావు, మహేష్, రమేష్, శేషు పాల్గొన్నారు.

## ఘనంగా వనమహోత్సవం

కురవి,జూలై1,ప్రభాతవార్త



వనమహోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎంపిపి గుగులోతు పద్మావతి రవినాయక్, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డిలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి పద్మావతిరవినాయక్ మాట్లాడుతూ ప్రకృతి పునరుజ్జీవనానికి మొక్కలు నాటాలన్నారు. భవిష్యత్ తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాసయోగ్యమైన పచ్చని ప్రకృతిని అందించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు బాద్యతగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డివో శాంతకుమారి, ఎంపిడివో వీరబాబు, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపివో విజయలక్ష్మి, ఏపివో యాకాంబరం, పిహెచ్‌సి వైద్యురాలు విరాజిత, ఈవో దివాకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 3న పిఎసిఎస్ ఆద్వర్యంలో ప్రత్యేక మహాజన సభ

గార్ల, జులై1 ప్రభాతవార్త:

ఈనెల3న స్థానిక వర్తకసంఘ భవన్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఎసిఎస్) ఆద్వర్యంలో సొసైటి అద్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్ అద్యక్షతన ప్రత్యేక మహాజన సభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పిఎసిఎస్ అద్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో పెర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న రైతుభంధు పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని ఆయన పెర్కొన్నారు. ఈనెల3న ఉదయం 10గంటలకు నిర్వహించే ప్రత్యేక మహాజన సభ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సంఘం సభ్యులు, డైరక్టర్లు, రైతులు విధిగా సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# డిఈవో తప్పిదం వలన అన్యాయం జరిగింది

-ఎస్సి,ఎస్టిలో రోస్టర్ పాటించకపోవడంతో నష్టపోయ్యారు

-జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసిన ఎస్సి,ఎస్టి పిఈటిలు

మహబూబాబాద్,జూలై1,ప్రభాతవార్త



గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న ఉపాద్యాయ బదిలీలు, ప్రమోషన్‌లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లాలో డిఈవో తప్పిదం వలన తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్సి,ఎస్టి ఫిజికల్ ఎద్యుకేషన్ టీచర్‌లు కె.సునిత, బి.జ్యోతి, జి.సునితలు ఆరోపించారు. తమకు న్యాయం జరుగాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోస్టర్ పద్ధతి పాటించడంలో జిల్లా విద్యాశాఖ అధికారి తప్పిదం వలన మాకు దూరప్రాంతాలకు ప్రమోషన్‌లు ఇచ్చారన్నారు. ఫిజికల్ ఎద్యుకేషన్ టీచర్ నుండి ఫిజికల్ డైరెక్టర్‌గా ప్రమోషన్ ఇచ్చిన సందర్భంలో జిల్లాలో రోస్టర్ విధానాన్ని పాటించకపోవడం వలన ఎస్.సి ఉమెన్ దగ్గర మెన్‌కు ఇచ్చారని, ఎస్.టి ఉమెన్ వద్ద ఎస్.టి మెన్‌కు ఇవ్వడం వలన మహిళలైన మేము దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పునపరిశీలించి మాకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా బెల్లయ్యనాయక్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై1,ప్రభాతవార్త



టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా మహబూబాబాద్‌లో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం హైద్రాబాద్‌లోని రవీంద్రబారథిలో జరిగే లంబాడిహక్కుల పోరాట సమితి 28వ ఆవిర్భావ దినోత్సవ మహాసభకు నాయకులు తరలివెళ్లారు. సభకు తరలి వెళ్లిన వారిలో తేజావత్ శంకర్‌నాయక్, నారాయణనాయక్, పట్టణ ఒబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, కొత్త యుగందర్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు యాసాల్ల లింగన్న, ఎస్‌హెచ్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వ్యాదినిరోదక టీకాలు వందశాంతం పూర్తిచేయాలి

-డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష

మహబూబాబాబాద్,జూలై1,ప్రభాతవార్త

జిల్లాలో వ్యాదినిరోదక టీకాలు వందశాతం పూర్తిచేయాలని డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష అన్నారు. సోమవారం విలేజ్ హెల్త్ న్యూట్రిషన్‌డే పురస్కరించుకొని మండలంలోని మల్యాల ఆరోగ్యకేంద్రం పరిధిలోని సోమ్లతండా, జంగిలిగొండ ఆయుష్మాన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి హయ్యర్ సెంటర్స్‌కి పంపించాలన్నారు. సాధారణ ప్రసావాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుపాలని అదేవిధంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదులైన చికెన్‌గునియా, మలేరియా, ఫైలేరియా వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. కమ్యూనిటి హెల్త్‌ఆఫిసర్ కృష్ణార్జునరావు, వడ్డెబోయిన శ్రీనివాస్, ఎంపిటిసి, అంగన్వాడి సూపర్‌వైజర్లు, అంగన్వాడి టీచర్‌లు, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఒకే ఈతలో 7మేక పిల్లలు

మరిపెడ,జూలై1,ప్రభాతవార్త



ఒకే ఈతలో ఒకటి నుండి రెండు మేక పిల్లలు జన్మించడం సాధారణంగా చూస్తాం. మూడు ఆపై జన్మించడం చాలా అరుదు. కాని ఈ మేక గతంలో మూడు పిల్లలకు జన్మనివ్వగా ఈసారి ఏకంగా ఏడు పిల్లలకు జన్మినిచ్చింది. ఈ అరుదైన సంఘటన మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. రైతు రేఖ వెంకన్నకు చెందిన మేక ఏడు పిల్లలకు జన్మనిచ్చింది. అన్ని పిల్లలు ఆరోగ్యంగా ఉన్నాయని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందులో నాలుగు పోతుపిల్లలు కాగా మూడు కొదమలు ఉన్నట్లు రైతు వెంకన్న తెలిపారు.

## అంగన్వాడి సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ

బయ్యారం,జూలై1,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా మండలకేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీస్త్రీలకు పంపిణీ చేసే న్యూట్రిషన్ ఫుడ్‌ను మండల ఎంపిడివో శ్రీనివాసరావు సోమవారం ఆకస్మికంగా తనిఖిలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి నెల ఒకటవ తేదీన అంగన్వాడి సెంటర్లకు వచ్చే న్యూట్రిషన్ ఫుడ్ ఏవిధంగా ఉంది, లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ జరుగుతుందా లేదా అని పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా జగ్గుతండా ఒకటవ అంగన్వాడి సెంటర్, బయ్యారం 7వ సెంటర్‌లో విహెచ్‌ఎస్‌ఎన్‌డి ప్రొగ్రాంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, పంచాయతీ సెక్రటరీలు, శ్రీధర్, ఎమ్‌ఎల్‌హెచ్ పిడిఓ, ఏఎన్‌ఎం, స్కూల్ టీచర్, బయ్యారం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు ముకుంద, లలిత, గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మరణించిన వ్యక్తి కుటుంబానికి చెక్కు అందజేత

కురవి,జూలై1,ప్రభాతవార్త



గత సంవత్సరం మండలంలోని బిబినాయక్ తండాకు చెందిన బొడ కిషన్ ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. సోమవారం విద్యుత్‌శాఖ ఎడి రమేష్ అతనిపేరు మీద మంజూరు చేసిన చెక్కును అతని బార్య అరుణకు రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఆయన వెంట బోడ శ్రీనునాయక్, సబ్ ఇంజనీర్ రఫి తదితరులు ఉన్నారు.

## రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి అందజేస్తాం

నర్సింహులపేట,జూలై 1, ప్రభాతవార్త



రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి అందచేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పిఏసిఎస్ చైర్మెన్ సంపెట రాము అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందచేస్తున్న రైతు భరోసా కార్యక్రమంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భరోసాపై పలువురు అందచేసిన సలహాలు,సూచనలను ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బొబ్బ సంజీవరెడ్డి,డైరెక్టర్లు రజినికాంత్ రెడ్డి, నర్సింహులపేట, దంతాలపల్లి ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

నర్సింహులపేట,జూలై 1, ప్రభాతవార్త



మండల కేంద్రానికి గత కొద్ది నెలలుగా రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో అబివృద్ధికి అటంకం కలుగుతుందని, అధికారులు ఇప్పటికైనా రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమిం చాలని పిఏసిఎస్ డైరెక్టర్ పోలెపల్లి రజినికాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుతో మాట్లాడుతూ...మండలానికి కేంద్రమైన మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీకి పలువురు ప్రజలు వివిద పనుల నిమ్తితం వస్తుంటారని,ఈ క్రమంలో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో పనులు జరుగడం లేదని ప్రజలు వాపోతున్నందున జిల్లా అధికారులు చొరువ తీసుకుని తక్షణమే రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరారు.

## పలు గ్రామాల్లో విద్యుత్ మరమత్తులు

ఇనుగుర్తి, జూలై 1, ప్రభాతవార్త



మండలం లోని పలుగ్రామా ల్లో విద్యుత్ అధికారులు సోమవారం జిల్లా డివిజినల్ ఇంజనీర్ విజయ్ ఆదేనుసారం గ్రామంలో నెలకొన్న విద్యు త్ మరమత్తులను చేపట్టినట్లు విద్యుత్ ఏఈ శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విరిగి,వంగిపోయిన విద్యుత్ స్దంబాలు సరిచేయడం,లూజ్‌లైన్లను విద్యుత్ పోల్‌వేసి ఎత్తుకు తీసుకెళ్ళడం,స్టే లేని స్దంబాలకు స్టే వైర్లను వేయడం వంటి పనులను పునరుద్దరణ చేశామన్నారు. రైతులు తడి చేతులతో విద్యుత్ మోటర్ల పీజులు తీయడం,స్టాటర్లను తాకడం వంటి ప్రమాధకర పనులను చేయయోద్దని,మీ విద్యుత్ పనులకోసం సిద్దంగా ఉన్న మా విద్యుత్ సిబ్బందిని వినియోగించుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐ రత్నం రాజు,ఎల్‌ఎం యశ్వంత్,శ్రీనివాస్,జెఎల్‌ఎం అంబేడ్కర్,వేణు,పరమేష్,నవీన్,శంకర్,జామ్లా తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

రఘునాథపల్లి, జూలై 1 ప్రభాతవార్త :

నూతన లయన్ డే సంవత్సరాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సోమవారం లయన్ స్టిక్ మొదటిరోజు సందర్భంగా వారు పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా దుర్గమ్మ గుడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే జూలై 1 డాక్టర్స్ డే సందర్భంగా పలువురు వైద్యులకు సన్మానం చేశారు. 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి సూచనల మేరకు జూలై 1న లయన్నిక్ ప్రారంభ సంవత్సరంలో మొదటిరోజున పురస్కరించుకుని క్లబ్ అధ్యక్షులు కందుల అనిల్‌కుమార్ పలు కార్యక్రమాలను వివిధ సభ్యుల సహకారంతో చేపట్టారు. కార్యక్రమానికి జోన్‌చైర్మన్ లయన్ కూరెళ్ల ఉపేందర్‌గుప్తా ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, క్లబ్ కోశాధికారి కోళ్లరాజు, వాయినాల సురేష్, రహీంపాషా, ఇమ్మడిశెట్టి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేములను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జులై 1, ప్రభాతవార్త



నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. కిడ్నీ స్టోన్స్ ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సాంబయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వేముల సాంబయ్యగౌడ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు,, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షురాలు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్ గంధం నరేందర్, నల్లబెల్లి యూత్ కాంగ్రెస్ అద్యక్షులు పురుషోత్తమ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశం హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించినటువంటి దరఖాస్తులు రావడం జరుగుతుందని అట్టి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్‌సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందజేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. నేడు జిల్లా నలుమూలల నుండి 72 మంది ప్రజా వాణిలో తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా అభిప్రాయాల సేకరణ

దుగ్గొండి, జులై 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ అన్నారు. మండల కేంద్రం మల్లంపల్లి, నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం రైతు భరోసా కార్యక్రమంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతు భరోసా అభిప్రాయ సేకరణ రైతుల నుండి సమాచారం సేకరించారు. రైతులు చెప్పిన సమాచారంను ప్రభుత్వానికి విని పంపడం జరుగుతుందన్నారు. అసిస్టెంట్ రిజిస్టర్ నాగనారాయణ, ఏవో దయాకర్ సొసైటి చైర్మన్లు బట్టు పైడయ్య, ఊరటి మైపాల్‌రెడ్డి, సుకినె రాజేశ్వర్‌రావు, ఏఈవోలు హనుమంతు, మధు, విశ్వశాంతి, రాజేష్, సీవోలు బిక్షపతి, రమేష్, ఓంకార్, డైరెక్టర్లు సాంబరాజు బిక్షపతి, చల్ల పైడి, విజయ, మానుపాటి సారమ్మ, జెరిపోతుల శ్రీకార్, తోకల సృజన కొంగర స్వరూప, యాపశెట్టి బాబు, రఘుసాల చిరంజీవి, సిబ్బంది సుధాకర్, రాజబాబు, ఆరెల్లి రాకేష్, రవి రైతులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఎంపి బలరాంనాయక్‌కే పిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

నెల్లికుదురు, జూలై 1, ప్రభాతవార్త



తెలంగాణ పిసిసి అధ్యక్షునిగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ వాది,సౌమ్యుడు,కాంగ్రేస్‌వాది మాహోబాద్ ఎంపి బలరాంనాయక్‌కే ఇవ్వాలని కాంగ్రేస్ పార్టీ నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....బలరాం నాయక్ ఎస్టీ అభ్యర్ధిగా కాంగ్రేస్ పార్టీ పక్షాన మహోబాద్ ఎంపిగా జూన్ 2009 నుండి మే 2014వరకు, ప్రస్తుతం 2024లో మహోబాద్ ఎంపిగా గెలిచి కాంగ్రేస్‌పార్టీ పతాకాన్ని ఎగురవేయడంతోపాటు కాంగ్రేస్ పార్టీ కష్టకాలంలో సైతం పార్టీ కోసం విశేష కృషిచేశారన్నారు. ప్రస్తుతం పిసిసి అధ్యక్ష పదవిని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన మహోబాద్ ఎంపి బలరాంనాయక్ ఇవ్వాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షులు ఆకుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కవి,రచయిత రాజిరెడ్డికి సన్మానం

ఇనుగుర్తి, జూలై 1, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కవి,రచయిత శీలం రాజిరెడ్డికి తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు,కేంద్ర సలహా మండలి సభ్యులు నాళేశ్వరం శంకరయ్య అధ్యక్షతన సూర్యపేటలోని సాయి బాలాజీ కళావేధికలో నిర్వహించిన కవి సమ్మేళన ప్రత్యేక కార్యక్రమంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంతర్భంగా ఆయన మాట్లాడుతూ....రచయితగా తాను చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ తన కవితా మాదుర్యాన్ని ప్రదర్శించామన్నారు. అడవి,ఒక్క అమ్మ కవిత గురించి ప్రస్తావిస్తూ అడవి చేయు మేలుకు,అమ్మచేయు పనికి 'ఖరీదు కట్టిన షరాబు లేడు' అంటూ ముగింపు నిచ్చిన తన కవిత పలువురిని ఆకట్టుకుందన్నారు. కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాఫ్, రమావతి, ఈశ్వరీ, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఇనుగుర్తి, జూలై 1, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని లక్ష్మినర్సింహా స్వామి దేవాల యంలో మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సీతామహాలక్ష్మి పెండిరోజును పురష్కరించుకుని సోమవారం స్ధానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,బేతుమల చంద్రయ్య,గండు నాగన్న,పింగిలి శ్రీనివాస్, శీలం రాజిరెడ్డి,గుగులోతు రవి నాయక్,కృష్ణ, ప్రభాకర్, రజినికాంత్, బాస్కర్,నవీన్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## దాడికేసులో ముగ్గురు అరెస్టు

నర్సింహులపేట,జూలై 1, ప్రభాతవార్త

దాడికేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడంతోపాటు మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు స్దానిక ఎస్సై గుండ్రాతి సతీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన షేక్ పాష తన స్నేహితుడు ఇంటికి వచ్చి పడమరగూడెం రాగ,నర్సింహులపేట గ్రామానికి చెందిన కొందరు యువకులు మద్యం మత్తులో అతనిపై దాడిచేసి తీవ్ర గాయాలు చేశారని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయగా,మరోముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

**చెన్నారావుపేట, జూలై 1, (ప్రభాతవార్త)**

విద్యుత్ షాక్ తగిలి దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని గుద్దేల్లులపల్లి గ్రామంలో సోమవారం నెలకొంది. బాధితుడు గ్రామ మాజీ సర్పంచ్ బానోతు రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజు మాదిరిగానే రమేష్, ఉదయం తన వ్యవసాయ భూమిలో దుక్కిటెద్దులతో పనులు చేశాడన్నారు. అనంతరం వాటిని మేత కోసం వదిలిపెట్టాడన్నారు. ఎద్దు మేత మేస్తుండగానే ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగిలిందన్నారు. దీంతో దుక్కిటెద్దు అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. దీని విలువ రూపాయలు ఒక లక్ష ఉంటుందన్నారు.

**-కన్నీటి పర్యాంతమైన రైతుకుటుంబం....**

రమేష్ రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించింది. నిత్యం వ్యవసాయ పనులకు ఉపయోగపడే దుక్కిటెద్దు ఇలా ప్రమాదవశాత్తు మృతిచెందడం పట్ల బోరున విలపించారు. పశువులను నమ్ముకొని ఉన్న తమకు ఇలా జరగడం పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. కాగా సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ క్రిందికి ఉండటం మూలంగానే ఈ ప్రమాదం జరిగిందని వారు పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తండా వాసులు కోరుతున్నారు.

# ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి పెంపుకు సహకరించాలి

### గత నెలలో 65 శాతం బొగ్గు ఉత్పత్తి

### ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్

**భూపాలపల్లి, జూలై01, (ప్రభాతవార్త)**



భూపాలపల్లి ఏరియా గనులలో ఉత్పత్తి పెంపుకు అన్ని వర్గాల వారు సహకరించాలని సింగరేణి జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత జూన్ మాసంలో భూపాలపల్లి ఏరియా గనులలో 3.49 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యం కాగా 2.28 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. రోజుకు 7611 టన్నుల ఉత్పత్తి యావరేజిగా చేశామని, అదే విధంగా రవాణ లక్ష్యం 3.49 లక్షల టన్నులు కాగా 3.28 లక్షల టన్నులను రవాణా చేశామని వెల్లడించారు. ఉత్పత్తిలో 65శాతం చేయగా రవాణాలో 94శాతం ఉందన్నారు. కేటికే 1వ గనిలో 70, కేటికే 5లో 76, కేటికే 6లో 69, కేటికే 8లో 58, కేటికే ఓసీపీ 02లో 136, కేటికే ఓసీపీ 03లో 40 శాతం ఉత్పత్తి నమోదు అయిందని వివరించారు. ఉత్పత్తి పెంచుటకు ప్రతి ఉద్యోగి సమిష్టి కృషి చేయాలని, ఎస్‌డిఎల్ యంత్రాల పని గంటలను పెంచుటకు సహకరించాలన్నారు. రక్షణ సూత్రాలను తప్పకుండా పాటించి ఉత్పత్తిని పెంచాలన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఆఫీసర్ టి వెంకట్రామిరెడ్డి, అధికారులు జోతి, అజ్మీర తుకారాం, సీజే సురేఖ, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ దూరవిద్యలో రహీంకు ఘనసన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 1 (ప్రభాతవార్త) :**



కేయూ దూరవిద్యాకేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యోగం చేస్తూ నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న రహీంకు కేయూ దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొ.వి.రామచంద్రం సోమవారం దూరవిద్యకేంద్రంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రహీం సేవలు దూరవిద్యా కేంద్రానికి ఎంతో ఉపయోగపడ్డాయని, తాను ఉద్యోగ రిత్యా సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు ఉద్యోగులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉద్యోగుల సేవకులకు ఎంతగానో పనిచేశారని, తన సేవలు దూరవిద్యకేంద్రం మరువలేనివన్నారు. దూరవిద్యలో పనిచేసునతన్న ఉద్యోగులు అందరూ రహీంను ఆదర్శంగా తీసుకోవాలని, విధిలో నిర్వహించాలని, ఉద్యోగులకు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే విధంగా అందరూ దూరవిద్య అభివృద్ధికి కృషిచేయాలని సంచాలకులు ప్రొ.వి.రామచంద్రం అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ నరసింహారావు, అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ సంగాని మల్లేశ్వర్, నల్లనిశ్రీనివాస్, వి.జగన్, డా.కొట్టె భాస్కర్, డిప్యూటీ డైరెక్టర్, ఉద్యోగ సంఘం నాయకులు, దూరవిద్య ఉద్యోగులు అందరు పాల్గొనిపుష్పగుచ్చం అందచేసి శాలువాతో సన్మానించారు.

# చట్టాల సవరణ అమలు హర్షనీయం

**పరకాల, జులై 1, (ప్రభాతవార్త)**

భారత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఎప్పుడో రూపొందించిన బ్రిటిష్ కాలం నాటి చట్టాలను సవరించి అమలు చేయడం హర్షనీయమని పరకాల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పెండెల భద్రయ్య అన్నారు.ఈ చట్టాలు జులై 1 నుంచి అమలు జరుగనున్నాయని కేంద్రం ప్రకటించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశాన్ని బ్రిటిష్ వారు పాలిస్తున్న సమయంలో వారు రూపొందించిన చట్టాలనే దాదాపు 90 శాతం అమలు చేసిందని,ఆ చట్టాలను పూర్తిగా రద్దు చేసి భారత ప్రభుత్వం వాటి స్థానంలో కఠిన తరమైన చట్టాలను రూపొందించి అమలు చేయడం అభినందనీయమన్నారు.బ్రిటిష్ కాలంలో రూపొందించిన చట్టాలను మార్చిన విధంగానే న్యాయస్థానాలలో న్యాయమూర్తులు, న్యాయవాదులు వేసుకునే నల్లకోటు, గౌను అనుకరిస్తున్నారని,వాటిని కూడా మార్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.నల్ల రంగు అశుభానికి ,దీక్షలకు ,నిరసనలకు సంకేతమని ఈ విషయాన్ని పరిగణంలోకి తీసుకొని,దేశవ్యాప్తంగా న్యాయవాదులు, న్యాయమూర్తులు, విశ్లేషకులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దేశ ప్రజల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకొని మార్పు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఎస్ఎఫ్ఐ ఎస్సీ కళాశాల కమిటీ ఎన్నిక

**పరకాల, జూలై 1 (ప్రభాతవార్త)**

పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు.కళాశాల కమిటీ అధ్యక్షునిగా యశ్వంత్, ఉపాధ్యక్షులుగా సౌమ్య, కార్యదర్శిగా రాజేష్, ఉప కార్యదర్శి శ్యామ్‌లను ఎన్ను కున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, పట్టణ అధ్యక్షుడు బొమ్మ ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు, మండల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.






## రుణాల పంపిణీపై విచారణ జరపాలి

**గూడూరు, జూలై 1, (ప్రభాతవార్త)**

గూడూరు యూనియన్ బ్యాంకు ద్వారా పంపిణీ చేసిన పంట రుణాలపై, వ్యాపార రుణాలపై బ్యాంకు ఉన్నతాధికారులు విచారణ జరపాలని ఎస్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ కోరారు. వ్యాపారాలు చేయకుండా కూడా బ్యాంకు నుండి రుణాలు పొందినవారు ఉన్నారని, అలాంటి వాటిని అధికారులు పరిశీలించాలని కోరారు. ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ నకిలీ పత్రాలతో మార్ట్‌గేజ్ రుణాలు, నకిలీ పత్రాలపై పంట రుణాలు పొందారని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై విచారణ జరిపించి అవకతవకలకు భాధ్యులైన బ్యాంకు అధికారులు, వారికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని రామన్ననాయక్ కోరారు. లేని తీరుకు ఎల్‌హెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్, ఎల్ఐవిఐ, టిఎస్ఎస్ఎఫ్ తదితర సంఘాల మద్దతుతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

# మనోవేదనతో మహిళ ఆత్మహత్య

**జనగామ టౌన్, జూలై 1 (ప్రభాతవార్త) :**

ఆర్థికసమస్యలతో మానసికంగా బాధపడుతూ మనోవేదనకు గురైన ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం సాయంత్రం నెలకొంది. సంఘటనకు సంబంధించిన ఎస్ఐ శ్వేత తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి... జనగామ మండలం ఎల్లంల గ్రామానికిచెందిన బండ లక్ష్మీ(43) గత కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో మానసికంగా బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పినప్పటికీ అదే మనోవేదనతో గతనెల 30వ తేదీ (ఆదివారం) సాయంత్రం ఇంటివద్ద ఆర్థిక సమస్యలతో కిరసనాయిల్ పోసుకుని నిప్పంటించుకొని తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు లక్ష్మీని చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరాత్రి మృతిచెందినట్లు తెలిపారు. కాగా, ఆలేరుకు చెందిన మృతురాలు తమ్ముడు బుడిగె సిద్దులు ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు.

# వీరనారాయణపూర్ గ్రామ శివారులో రెండు బైకులు ఢీ

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**



మండలంలోని వీరనారాయణపూర్ గ్రామ శివారులో రెండు బైకులు ఢీ అవడంతో కూతుర్లమ్మ గ్రామానికి చెందిన సమ్మయ్య అలాగే కమలాపూర్ గ్రామానికి చెందిన యువకుడు తీవ్ర గాయాలై 108లో తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. గాయపడ్డ వారి పరిస్థితి విషమయంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

# వీరభద్ర హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి (ప్రభాతవార్త):**

కొత్తకొండ వీరభద్ర దేవస్థానం హుండి లెక్కింపు జరిగింది. సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు జరగా రూ.5,08,445 ఆదాయం రాగా నాణెముల రూ.29,789, రూ.5,38,234 నోట్లు, ఏడు విదేశీ కరెన్సీ నోట్లు, మూడు నెల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ ఎంపీటీసీ రాజమణి శ్రీనివాస్, పీడిశెట్టి కనకయ్య, పూదరి రవి, శ్రీ సర్వవతి సేవాసమితి కొత్తకొండ సభ్యులు, గోమాత సేవా సమితి హుస్నాబాద్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

మొదటి పేజి తరువాత



జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటి, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్ అధికారులు, మరియు వివిధ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బందితో జిల్లాలో భూపాలపల్లి, కాటారం సబ్ డివిజన్ పరిధిలో రెండు టీమ్‌లు ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ సంబంధించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఎస్పి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ముస్కాన్- ఎక్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 18 సంవత్సరాల లోపు తప్పి పోయిన, వివిధ రకాల బాల కార్మికులు వారు కిరాణం షాప్ లలో , మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ మరియు వదిలివేయబడిన పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు, బాలకార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే, అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడ జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపూ నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించుకొని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పి పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరు నవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ పోలీసు నోడల్ ఆఫీసర్ డిఎస్పి నారాయణ నాయక్, సిడ బ్ల్యూసి చైర్మన్ దామోదర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ కొమురయ్య, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, ఇన్స్పెక్టర్లు రవీందర్, రమేష్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, భూపాలపల్లి, కాటారం ఆపరేషన్ ముస్కాన్ టీంలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై1,ప్రభాతవార్త*



గర్భిణీ స్త్రీలు రక్తహీనత కలుగకుండా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండగలుగుతారని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని గుమ్ముడూర్ సెంటర్, వేల్పుల సత్యంనగర్ కాలనీల్లో పర్యటించి అంగన్వాడి సెంటర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బలహీనత లేకుండా న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవడం వలన వయ సుకు తగ్గ బరువు ఉంటారన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ఒకటి, రెండు చెకప్‌లు ప్రాథమిక ఆరోగ్య సెంటర్‌లో చేయాలని, మూడు, నాలుగు చెకప్‌లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయించుకోవాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటూ ఉండాలన్నారు. 20, 32వ వారాలు తప్ప నరిసరిగా టిఫా స్కానింగ్ తీయించుకోవాలన్నారు. ఎటువంటి ఆరోగ్య సమ్యలు తలెత్తిన వెంటనే 102 వాహనాన్ని ఉపయోగించుకొని ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలన్నారు. ఎమర్జెన్సీ సమయంలో 108వాహనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం సిజనల్ మెడికల్ క్యాంపు, ఎన్‌సిడి స్క్రీనింగ్ క్యాంపు, సికిల్‌సెల్ థిన్ క్యాంపుపై ప్రజలకుఅవగాహన కల్పించడం జరిటిందన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూవో వరలక్ష్మి, డిపిహెచ్ఎన్‌వో కావేటి మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ రత్నకుమారి, హెడ్‌మాస్టర్ రాంజి, ఆర్యోగ ఆయుష్మాన్‌మందిర్ డాక్టర్ కిరణమై, సిస్టర్లు విజయకుమారి, సుమలత, అంగన్వాడి టీచర్, ఆయమ్మ, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజావాణిలో స్వీకరించిన ప్రతీ దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్‌డే పురస్కరించుకుని ప్రజావాణి కార్యక్రమంలో పలు సమ స్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను తక్షణమే పరిష్క రిస్తు మరికొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు జారీచేస్తూ పరిష్క రించాలని ఆదేశించారు. ఈసందర్భంగా గ్రీవెన్స్‌లో అందించిన కొన్ని దరఖాస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన ఒడిశాల ఐలయ్య వయసు పైబడినందున ఏపని చేసు కోలేక పోతున్నానని, తనకు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా, నర్మెట మండలానికి చెందిన ఏడునూరి తేజస్విని తల్లిదండ్రులు దరఖాస్తు అందిస్తు తమ కూతురు దివ్యాంగురాలని, మాటలు రావని, నడవలేదని పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామానికిచెందిన భాగం యాదగిరి తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, లింగాలఘణపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆరె కొమురయ్య తన తండ్రి ఆస్తి తనకు భాగం ఇవ్వ కుండా తన అన్న ఆరె ఉప్పలయ్య ఇబ్బంది లకు గురి చేస్తున్నాడని, తనకు న్యాయం చేయా లని కోరారు. తరిగొప్పుల మండలం నరసింహా పురంకు చెందిన మునిగంటి కేదారి తాను మొదటి తల్లి సంతానం అని, తన తండ్రి రెండవ వివాహం చేసుకొని చనిపోయారని తండ్రిపేరున ఉన్న ఎకరం పొలం తమ మారుతల్లి రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాక విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తుందని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని గీతానగర్‌కు చెందిన వంగ కరుణాకర్‌రెడ్డి దివ్యాంగుల పెన్షన్ కొరకు స్లాట్ బుక్‌లో సాంకేతిక కారణం చేత ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తమ సమస్యను పరిష్క రించాల్సిందిగా కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో అందించిన ప్రతీ దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ గ్రీవెన్స్‌డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీఓ మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు దారునికి సరైన సమాచారం ఇవ్వాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వచ్చే దరఖాస్తు దారునికి సరైన సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాకు తెలిపారు. సోమవారం గ్రీవెన్స్‌డే అనం తరం నిర్వహించిన అధికారుల సమీక్ష సమా వేశంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రీవెన్స్‌కు వచ్చే దరఖాస్తు దారులకు మండల స్థాయిలోనే అధికారులు సరైన సమాచారం ఇవ్వాలని, సమస్య పరిష్కారం కొరకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అన్ని తీసుకొచ్చే విధంగా అవగాహన పరచాలన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో జాప్యం తగదని, హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలన్నారు. 90శాతం దరఖాస్తులు భూసంబంధిత సమ్యలపైనే వస్తున్నట్లు తెలియచేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొ న్నారు.



## పోలీసులు జవాబుదారీగా ఉండాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



పోలీసులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 19 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ... ప్రజలు వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు, తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. బాధితుల ఫిర్యాదులపై విచారణ జరిపి, సాధ్యమైనంత త్వరగ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పి కిరణ్ ఖరే ఆదేశించారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,జూలై1,ప్రభాతవార్త*



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమా ర్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 161 ధరఖాస్తులు రాగా వాటి పరి ష్కారంకై సంబందిత అధికారులకు అందజేశామన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు వీలున్న ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, వీలు లేని ధరఖాస్తులను ధరఖాస్తుదారునికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్‌వత్స‌ల్‌టోప్పో, జెడ్పీసీఈవో నర్మద, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామప్ప నీటిని విడుదల చేసిన ఐబి అధికారులు

*వెంకటాపూర్, జూలై 1, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట శివారులో గల రామప్ప సరస్సు నీటిని ఖరీఫ్ పంటకు సోమవారం నీటి పారుదల డీఈ రవీందర్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, రిటైర్డు ఏఈ నారాయణ స్వామి, మాజీ నీటి సంఘం చైర్మన్‌లు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల ప్రభురెడ్డి, తడండ్ల గోపాల్, ఆయకట్టు రైతులుపాల్గొన్నారు.



## నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

*నర్సంపేట, జులై 1, ప్రభాతవార్త*



తెలంగాణ ఆర్టీసీ చేపట్టిన లక్ష్య లక్ష్యం అనే కార్యక్రమం వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆర్టీసీ గొప్పతనాన్ని ప్రయాణికులకు వివరించారు మరియు ప్రైవేట్ వద్దు ఆర్టీసీ ముద్దు అనే నినాదంతో పాటలు పాడడం ప్రజలకు ఆర్టీసీ అందిస్తున్న సేవలను వివరించారు. ప్రజలందరూ ఆర్టీసీని ఆదరించాలని మరియు అనేక పథకాలను అందిపుచ్చుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఎంఎఫ్ టిఐ2 నారాయణ కళాబృందం సభ్యులు జి. సంపత్, వెంకన్న, సాంబయ్య, లక్ష్మినారాయణ, శ్రీకాంత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వన ప్రేమికులే సమాజ శ్రేయోభిలాషులు: ఎమ్మెల్యే దొంతి

*నల్లబెల్లి, జులై 1, ప్రభాతవార్త*



ప్రకృతిని కాపాడే వనప్రేమికులే సమాజ శ్రేయోభిలాషులని ఈ వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి వ్యక్తి భాగస్వామియై రాభోయే తరాలకు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో స్థానిక ఎంపిడివో నర్సింహమూర్తి ఆధ్వర్యంలో 75వ వనమహోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి సోమవారం ప్రారంభించారు. ముందుగా మొక్కను నాటి పలువురికి ప్రకృతి రమణీయత హరిత వనం ప్రాముఖ్యతను ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కాలుష్య కోరల్లో మానవ జాతితో పాటు వన్యప్రాణులు పశుపక్షాదులు తీవ్ర అనారోగ్య పరిస్థితికి లోనై ప్రాణాల మీదకి తెచ్చుకునే పరిస్థితికి చేరుకున్నామని ఈ పరిస్థితి నుండి సంపూర్ణ ఆరోగ్యం వైపు ప్రయాణించాలంటే ప్రకృతిని కాపాడటంతో పాటు ప్రతి వ్యక్తి బాధ్యతగా మొక్కను నాటి భారీ వృక్షంలా తీర్చి దిద్దాలని ఆయన కోరారు. రాభోయే తరాలకు నేటి తరం ప్రకృతి సంపద అయిన వన సంపదను బహుమతిగా ఇచ్చి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆయన కోరారు. వీరి వెంట మండల ప్రత్యేకాధికారి పవిత్ర, పంచాయతి కార్యదర్శి రజిత వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్‌ను అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే దొంతి

*నల్లబెల్లి, జులై 1, ప్రభాతవార్త*

అంతరాయం లేకుండా నిరంతరంగా నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇటీవల మంజూరి చేసిన సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు త్వరితగతిన పనులు ప్రారంభించే విధంగా చూడాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లో ఒల్టేజీ సమస్యతో గ్రామాల్లో విద్యుత్ ఇబ్బందులు జరుగుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని ఇలాంటి సమస్యను అధిగమించేందుకే నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు కొండాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ డీఈ శ్రీధర్, ఏడీఈ లక్ష్మణ్, ఇంచార్జి ఏఈ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల బాధ్యులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి తహసీల్దార్‌ను వెంటనే నియమించాలి

*నల్లబెల్లి, జులై 1, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న డిప్యూటి తహసీల్దార్ అధికారిని వెంటనే నియమించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేధిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా స్థానిక సబ్‌పోస్టు ఆఫీసులో రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సోమవారం పంపించారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల డిప్యూటి తహసీల్దార్ బదిలీపై వెల్లిన విషయం విధితమే ఈ నేపథ్యంలో స్థానిక తహసీల్దార్‌ను నర్సంపేట మండల తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. డిప్యూటి తహసీల్దార్‌ను జిల్లా కలెక్టర్ వెంటనే విధుల్లోకి వచ్చే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లయితే మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన పేర్కొన్నారు. దీని కోసం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం పంపడం జరిగిందన్నారు. వీరి వెంట రమేష్, ఐలయ్య తదితరులు ఉన్నారు.

## వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యకు మహానంది జాతీయ పురస్కారం

*నెక్కొండ, జులై 1, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ప్రముఖ వన ప్రేమికుడు, నల్లగొండ సమ్మయ్యకు అతను చేస్తున్న సామాజిక సేవను ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా గుర్తించడంతో తెలుగు సంస్కృతి, సాహితి సేవా ట్రస్ట్ వారి ఆహ్వానం అందడంతో వారిని జాతీయ పురస్కారమునకు ఎంపిక చేసిన వారికి మహానంది జాతీయ పురస్కార అవార్డును ప్రధానం చేశారు. వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్‌రెడ్డి, తాటిపర్తి నాగేంద్రమ్మ ప్రోత్సాహం సహాయ సహకారాలు అందించడంతో వారి సమక్షంలో మహానంది జాతీయ పురస్కారాన్ని అవార్డును తీసుకోవడం జరిగింది. సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మానవాళికి స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పెంపకంను హబిగా పెట్టుకొని గత కొన్ని సంవత్సరాల నుండి వేలాది మొక్కలను నెక్కొండ మండలంతో పాటుగా చుట్టు పక్కల మండలాల్లో కూడా కొన్ని మొక్కలను నాటడం జరిగిందని ఎదిగి వృక్షాలుగా మారినాయి. అందులో కొన్ని పూల మొక్కలు పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం తపించే వ్యక్తి సమ్మయ్య అని ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, రావుల మైపాల్‌రెడ్డి, కుసుమ చెన్నకేశములు, ఈదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన మిరపనారు అందించాలి

*మహబూబాబాద్, జూలై1, ప్రభాతవార్త*

రైతులకు నాణ్యమైన మిరపనారు అందజేయాలని జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. సోమవారం మండలంలోని శ్రీనందన నర్సరీని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలన్నారు. రైతులకు నాన్యమైన మొక్కలు అందజేసి వారి అభివృద్ధికి తొడ్పడాలన్నారు. ఆయన వెంట ఉద్యానవన అధికారి ఎ. విష్ణు, నర్సరీదారులు ఉన్నారు.

## వన మహోత్సవంలో అందరు భాగస్వాములు కావాలి

*చెన్నారావుపేట, జులై 1, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎంపివో శ్రీధర్ రాజు అన్నారు. వన మహోత్సవం సందర్భంగా స్థానిక ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయం వద్ద సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నర్సరీలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని ప్రతి ఇంటికి పూల పండ్ల నీడనిచ్చే ఆరు మొక్కలను, పంపిణి చేయడానికి సిద్దంగా ఉన్నాయని ఈ మహోత్సవంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. గ్రామ సంఘాలు, చిన్న సంఘాల సభ్యులు, ఇంటి ఆవరణంలో మొక్కలను నాటి, వాటిని పూర్తి సంరక్షణతో, పిల్లలతో సమానంగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ ఈశ్వర్, ఏపీవో అరుణ, ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు హైమా, కార్యదర్శి శ్రీలక్ష్మి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సుజాత, మంజుల, కట్టయ్య, ఎమ్మెస్ఎ రజిత, ఆపరేటర్ ఉమా, వీవోఏలు హైమా, మహేందర్, పర్వీన్, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపూరిజగన్నాథ స్వామి రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

*గార్ల, జులై1 ప్రభాతవార్త:*



శ్రీపూరి జగన్నాద్‌స్వామి రథయాత్రను పురష్కరించుకొని ఈనెల13న శనివారం శ్రీరామదండు 108కమిటి, గణేష్‌యువజన కమిటి, వర్తకసంఘం కమిటి ఆద్వర్యంలో గార్లఇస్కాన్ కమిటి గార్లలో నిర్వహించనున్న శ్రీపూరి జగన్నాథ స్వామి యాత్ర ప్రచార కరపత్రాలను సోమవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఇస్కాన్‌కమిటి గార్లసభ్యులు శీలంశెట్టి రామభద్రయ్య కమిటిల సభ్యులు, భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు సమస్త ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సంమృద్ధిగా పండి సుఖసంతోషాలతో ఉండాలని గార్లలో శ్రీపూరి జగన్నాథ స్వామి రథయాత్ర నిర్వహించనున్నట్లు, ఈనెల13న మద్యాహ్నాం గం2.11ని.లకు స్థానిక పుట్టకోట రామాలయం నుండి ప్రారంభమై ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించే పూరి జగన్నాథ రథయాత్రలో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కట్టారమేష్, బేతిసత్యం, మండా రాజేందర్, కొదుమూరి రాకేష్, డి.శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, లక్ష్మీశెట్టి శ్రీనివాస్, కోటశ్రీనివాస్, రూపన్‌రమేష్, గణేష్, రాజు, రాజు, తదితరులున్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం

**-నూతన ప్రభుత్వం ఆదుకోవాలి**

**-ప్రజానాట్యమండలి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఉప్పలయ్య**

*మహబూబాబాద్ రూరల్, జూలై1, ప్రభాతవార్త*

గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేతరాజు ఉప్పలయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారలు పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమానికి కళాకారులు ఆయువుపట్టులా నిలిచి రాష్ట్రం సాదించే వరకు అండగా నిలిచారన్నారు. అలాంటి కళాకారులను గత ప్రభుత్వం విస్మరించిందని తద్వారా గత ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పారన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వమైన ఉద్యమానికి ఊపిరిపోసిన కళాకారులను గుర్తించి ఆదుకోవాలన్నారు.

## వైద్యులు దైవ సమానులు...

*చిట్యాల, జూలై 1, ప్రభాతవార్త*



తల్లి జన్మనిస్తే, వైద్యులు ప్రాణాలను కాపాడుతారు, వైద్యులు దైవ సమానులనీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్‌లు అన్నారు. జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని సివిల్ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీడి తిరుపతి, నమస్తే వైద్యుడు శ్రీకాంత్, గైనకాలజిస్ట్ విద్య, డ్యూటీ వైద్యురాలు అఖిల లను పుష్పగుచ్చాలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పద్మ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యులు మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు. జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తనకు సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్కూరి నరేందర్ హెడ్ సిస్టర్ విజయ కుమారి, ఫార్మసిస్ట్ నలిని, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 3న జరిగే ప్రత్యేక మహాసభను జయప్రదం చేయండి

**-పిఎసిఎస్ సీఈఓ మొగిలి**

*చిట్యాల, జూలై 01, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 3న పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాసభను జయప్రదం చేయాలని సీఈవో ఎం. మొగిలి కోరారు. పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి అధ్యక్షతన మహాసభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో రైతుబంధు సంబంధించిన రైతుల నుండి అభిప్రాయం సేకరణ ఉంటుందని పేర్కొన్నారు. సమావేశానికి జిల్లా వ్యవసాయ బ్యాంకు నుండి అధికారులు, ఏవో, ఏఈఓలు హాజరవుతారని తెలిపారు. పిఎసిఎస్ పాలకవర్గం సభ్యులు విధిగా హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

## గీత కార్మికుడికి గాయాలు

*చిట్యాల, జూలై 1, ప్రభాతవార్త*



మండలంలోని ముచినిపర్తి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు మూల తిరుపతి తాటిచెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో తిరుపతి కుడికాలు, నడుముకు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గాయాలైన గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తడక సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు.

## శంకరంపల్లిలో అభివృద్ధి పనులు

*కాటారం జూలై 1, ప్రభాతవార్త*

గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబుల ఆదేశాల మేరకు సోమవారం కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామ పరిధిలో మంజూరు చేయబడిన మూడు బోర్లలో రెండు బోర్లు వేయడం జరిగిందని శంకరంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ తెలిపారు. గ్రామ పరిధిలోని గొల్లపల్లి, బీసీ కాలనీలో బోర్లను వేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని మంత్రివర్యులకు మరియు శ్రీనుబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్యాట్మెంటన్ టీంను అభినందించిన ఎస్సై శ్రావణ్ కుమార్

*చిట్యాల, జూలై 1, ప్రభాతవార్త*



మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ లక్ష్మి ఓదెలు స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ టోర్లమెంట్‌లో మండలంలోని నైన్‌పాక బాల్ బ్యాడ్మింటన్ టీం ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఈ మేరకు సోమవారం ఎస్సై శ్రావణ్ కుమార్ టీం సభ్యులను అభినందించారు. క్రీడాకారులు గూట్ల తిరుపతి, నక్క రవి, అందుకుల రాజు, మోహన్, వెంకటేష్, శ్రీధర్, సిరాజ్, రంజాన్, జంపన్న, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగిన బాల్ బ్యాట్మెంటన్ లో నైన్‌పాక టీం గెలుపొందడం అభినందనీయ మన్నారు. మరింత క్రీడా స్ఫూర్తిని కనపర్చి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## నష్టపరిహారం ఇవ్వాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :*

మణుగూరు మండలం తిర్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని అగ్రహారం గ్రామ రైతులు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌ను కలిసి మణుగూరు ఓసీ నుండి దుమ్ము ధూళీ, రసాయనాలు పడి మిర్చి తోటలకు పంట నష్టం బాగా జరిగిందని ఇప్పటికే ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకున్నామని దీనిపై వ్యవసాయ, కాలుష్య నివారణ అధికారి పంటలను పరిశీలించి నివేదిక అందజేశారని అయినప్పటికీ తమకు నష్టపరిహారం ఇవ్వలేదని వెంటనే ఇప్పించాలని కోరుతూ ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

## మహోన్నతమైనది వైద్య వృత్తి

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాం సుందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :*

మహోన్నతమైనది వైద్య వృత్తి అని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాం సుందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి నందు నేషనల్ డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మనకు కనిపించే దేవుళ్ల డాక్టర్స్ అని ప్రాణాలు కాపాడేందుకు అహర్నిశలు శ్రమించి వైద్య సేవలు అందిస్తారని అన్నారు. అనంతరం ఆసుపత్రి డీవైసీఎంవో మేరీ కుమారిని ఘనంగా సన్మానించారు. వైద్యులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసచారి, ఎస్.రమేష్, అనురాధ, రాజేశ్వర్‌రావు, డాక్టర్లు శేషగిరిరావు, సురేష్, రవికుమార్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ఆందోళన

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంటుల్లో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి బొగ్గు గనుల వేలంలో ద్వంద వైఖరికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తుందని సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. సింగరేణి గనులను నామినేషన్ పద్ధతితో సింగరేణి సంస్థకు అప్పగించాలన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 3న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం జరుగుతుందని పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని టీబీజీకేఎస్‌కు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం ఆయా గనులు, డిపార్టుమెంట్ల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గనులు, డిపార్టుమెంట్ల టీబీజీకేఎస్ నాయకులు పవన్‌కుమార్, ఇజ్రాయిల్, రామాచారి, నాగేశ్వరరావు, మస్తాన్, హరిప్రసాద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ రామచంద్రయ్య కుటుంబానికి రూ.2లక్షలు సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :*



మణుగూరు మండలం బావి కూనవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సొంత నిధులు రూ. 2లక్షల నగదును సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రామచంద్రయ్య కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. తొలుత పద్మశ్రీ రామచంద్రయ్య చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటరీలకు పర్మినెంట్ నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో సోమవారం పినపాక నియోజకవర్గంలోని 11 మంది పంచాయతీ సెక్రటరీలకు పర్మినెంట్ నియామక పత్రాలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్



ప్రసిడెంట్ వత్సవాయి కృష్ణంరాజు తల్లి సూర్యనారాయణమ్మ(90) మృతిచెందడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ ట్రాన్స్‌ఫార్మన్‌ను పరిశీలించిన బీహెచ్‌ఈఎల్ అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :*

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు ఇటీవల పిడుగు పాటుకు పేలి కాలిపోయిన జనరేషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం భోపాల్ బీహెచ్‌ఈఎల్ అధికారులు సందర్శించి పరిశీలించారు. పిడుగు పడటంతో ట్రాన్స్‌ఫార్మర్ పేలి పెద్ద ఎత్తున మండలు ఎగసిపడి పూర్తిగా దగ్ధం కావడంతో పరిశీలించేందుకు ప్రత్యేకంగా భోపాల్‌ను బీహెచ్‌ఈఎల్‌కు చెందిన ఇంజినీయర్లు వచ్చి ట్రాన్స్‌ఫార్మర్ ఎంత మేరకు పిడుగు పాటుకు డ్యామేజీ అయిందో నివేదిక అందజేయనున్నారు. ఇప్పటికే కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి జెన్కో డైరెక్టర్(థర్మల్) లక్ష్మయ్య పూర్తిగా ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిని ఉంటే సుమారు రూ. 25 కోట్లు నష్టం వాటిల్లుతుందని తెలిపారు.